హరిః ఓం.

శ్రీ గురుభ్యోనమః.

వర్ణాశ్రమధర్మములు

వావిలాల వెంకటశివావధాని బి.ఏ

పింఛను సబ్ జడ్జి — మచిలీపట్నము.

ముదటి కూర్పు

1000 ప్రతులు.

మచిలీపట్నము.

శ్రీ నేషనల్ ముద్రణాలయము నందు ముద్రితము.

[వెల రు 0-4-0.

1931.

ఈపుస్తకము వలయువారు: —

వావిలాల వాసుదేవశాస్త్రి,

రామానాయుడు పేట, మచిలీపట్నము, అని వ్రాయవలయును.

ప్రతి 1 కి 0 4 — 0.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యోనమః.

వర్ణాశ్రమధర్మములు

తొలిపలుకు

'వర్ణాశ్రమధర్మములు' అను వ్యాసమును, అస్మన్మిత్రులును, ఆంధ్రపత్రికాధికారులును, దేశోద్ధారక విశ్వదాతలును, నగు బ్రహ్మశ్రీ మహారాజశ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులగారి కోరికమీఁద నాపత్రికయొక్క సంవత్సరాది సంచికలో ది 1919 సం॥ మేనెల 28 వ తేదీన నేను ప్రకటించితిని. ఇటీవల దానిలోఁ గొన్ని సవరణలను చేసి, కొన్ని క్రొత్త సంగతులను జేర్చి యిపుడచ్చొత్తించితిని.

24—8—1931 }
మచిలీపట్నము. }

వావిలాల వెంకటశివావధాని.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

విషయ సూచిక

వర్ణాశ్రమ ధర్మములు

శ్లో॥ నత్వాభగవతేఽజాయ । లోకానాంధర్మసేతవే।
వక్ష్యేసనాతనం ధర్మం । నారాయణ ముఖాచ్ఛ్రితం।
యోఽవతీర్యాఽత్మనోఽంశేన । దాక్షాయణ్యాంతు ధర్మతః।
లోకానాంస్వస్తయేఽధ్యాస్తే । తపోబదరికాశ్రమే।
ధర్మమూలోహి భగవాన్ । సర్వవేదమయోహరిః।
స్మృతంచతద్విదాంరాజన్ । ఏనచాఽత్మాప్రసీదతి॥
భాగవతే 7 స్కం 11 అ 5, 6, 7 శ్లోకాః.

1 భూమిక

1. లోకధర్మ వ్యవస్థాపకుండును, జన్మరహితుండును నగు నారాయణునకుఁ బ్రణమిల్లి, ఆత్మాంశమున దక్షుని కొమార్తె యగు మూర్తియందు ధర్మునకు నంశతోఁ గూడ నవతరించి లోకక్షేమార్థ మిప్పటికిని బదరికాశ్రమమునఁ దపము సేయుచున్న నారాయణునివలన వినిన సనాతనధర్మమును నారదుఁడు ధర్మరాజునకుఁ జెప్పెను.

సర్వవేదమయుఁడైన హరిధర్మమునకుఁ బ్రమాణము. వేదవిదులగు మన్వాదుల రూపమునెత్తి శ్రీహరియే ధర్మవ్యవస్థను జేసెను. ఆమన్వాదుల స్మృతులు ధర్మనిర్ణయమునఁ బ్రమాణములు. అందువలన నాత్మప్రసన్నమగును. ఆ మన్వాదులగు స్మృతిపురాణేతిహాసకర్తలు కరుణాపరులు, సాధువులు, శాంతులునైన నారాయణపరులు. కాన ధర్మము నితరులకంటె లెస్సగా నెఱుంగుదురనియుఁ గూడ నారదులు సెలవిచ్చిరి. వారందఱకు నమస్కరించి వర్ణాశ్రమ సంగ్రహముఁ జేసెదను. వర్ణాశ్రమ ధర్మములను నహంకార మమకారములు ఫలాభిసంధియు లేక యనుష్ఠించినచో నవి ప్రవృత్తిరూపము నుండి నివృత్తిరూపముగా మారి మోక్షమునకుఁ బరంపరగా గారణములగునని నారదుఁడు ధర్మరాజునకును, శ్రీకృష్ణుఁ డర్జునోద్ధవకుచేలాదులకును సెలవిచ్చిరి. కాన నాధర్మములకుఁ బ్రవృత్తి నివృత్తిరూపములు రెండు. ప్రవృత్తిరూపములగు ధర్మములను విపులముగను, నివృత్తిరూపములను సంక్షేపముగను మన్వాది ధర్మశాస్త్రములు నిరూపించును. పురాణాదులలో నివృత్తిధర్మము ప్రాధాన్యముగా వర్ణింపఁబడును.

—o—

2 ఆర్యదేశాచారములు

2. హిందూస్థానమగు భారతవర్షమునకు వాయువ్యమూల నుత్తరహిందూస్థానమునకుఁ జాలకాలము క్రింద

వచ్చి యక్కడ నివసించిన వారార్యులనియు, వారే వర్ణాశ్రమ ధర్మముల నేర్పరచి నట్టిప్పటి చరిత్రకారులును, దివ్యజ్ఞానులును దలంచిరి. మన్వాది ప్రాచీనస్మృతులలోఁగూడ నాయూహ నిరాకరింపఁబడినట్లు దోచదు. ఆర్యులనఁ బూజ్యులు. వారియాచారములు మంచివి కాన వారి కాపేరు గలిగెను. వారుండెడి దేశమే యార్యావర్తన మనబడును. ఆర్యులను మ్లేచ్ఛులాక్రమించుకొని బాధపెట్టినను దిరిగితిరిగి యాదేశమును వదలక పుత్రపౌత్ర పరంపరగ నార్యులు వానియందే జన్మించిరి. కాన దానికి నార్యావర్తమని పేరుగలిగెనని మనువుననుసరించి మేధాతిథి వ్రాసెను. మనుస్మృతిలో (మను అ ౨-౧౬, ౨౨) ఆర్యావర్తములోని భాగములును, సరిహద్దులును వివరింపఁబడినవి. సరస్వతీ, దృషద్వతీ నదుల మధ్యనున్న దేశము బ్రహ్మావర్తము. ఇది పుణ్యభూములలో నుత్తమము. దీనిలోనుండు బ్రాహ్మణాది చాతుర్వర్ణములవారికిని సంకరజాతులకును బరంపరగా వచ్చిన యాచార వ్యవహారములు ప్రశస్తములు, దీనికంటె దక్కువ పుణ్యముగలది బ్రహ్మర్షి దేశము. కురుక్షేత్రమను ఢిల్లి మత్స్య (రాజపుత్రస్థాన) దేశము కన్యాకుబ్జము (కనౌజ్) శూరసేనకమను మధురాప్రాంతమునకు నీ నాలుగు దేశములును గలిసి బ్రహ్మర్షి దేశమని పేరు. ఇది యమునా సరయూనదుల మధ్యదేశము. ఈదేశపు బ్రాహ్మణుల యాచార వ్యవహారములుఁగూడ నితరులకుఁ బ్రమాణములుగ నంగీకరింపనగును. హిమవద్వింధ్యలకును సరస్వతియు

నదికిని బ్రియాగకును నడుమనుండు దేశము మధ్య దేశము. పూర్వపశ్చిమ సముద్రములకును హిమవద్వింధ్యలకు మధ్య నున్న దేశమునకు ఆర్యావర్తమని పేరు. కాన మనుస్మృతి ప్రకారము రాజపుత్రస్థానము పాంచాల (పంజాబులోని తూర్పుభాగము) ఢిల్లి, ఆగ్రా, మధుర, ప్రయాగ, కాశీ, పాట్నా గయాదులు గల బంగాళా దేశమువఱకు నుండు నుత్తర హిందూస్థానమంతకు నార్యావర్తమని పేరు. వసిష్ఠ స్మృతి, బోధాయనుల సూత్రముల ప్రకారమును పతంజలి వ్యాకరణ మహాభాష్య ప్రకారమును హిమవంతము, పారియాత్రము, కాలకవనము, ఆదర్శము అనుకొండ లార్యావర్తమునకు వరుసగా నుత్తర దక్షిణపూర్వపశ్చిమ హద్దులు. పారియాత్రము, వింధ్యలోని పశ్చిమభాగమునకుఁ బేరు. కాలకవనము బర్మాకును దూర్పు బంగాళమునకును నడుమ నుండు కొండలు ఆదర్శము పంజాబునకును బెలుచిస్థానము, ఆఫ్గనుస్థానులకును నడుమనుండు సులీమాను కొండలగుంపు. ఆర్యావర్తమన సామాన్యముగ నుత్తర హిందూస్థానమని చెప్పవచ్చును. ఇప్పటి యాదేశాచార వ్యవహారములలో ననేకములు బహుకారణములచే మన్వాది ధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడిన వానికంటెఁ జాలభిన్నములుగ నున్నవి. కాన నవి మన కుపాదేయములు కావు. వింధ్యకు దక్షిణమునను్న కిష్కింధ, గంధిక శక, యవన, శౌర్య, క్రౌంచాదులగు దేశములలోని గ్రామ ఘోషనగరాదులలోఁ గూడ నార్యులు నివసించిరని పాణిని వ్యాకరణభాష్యాను

లలో నున్నది. ఆర్యావర్తము నుండి యీ దేశములున్న దక్షిణహిందూస్థానమున కార్యులలోఁ గొందఱువచ్చి కాపురముఁ జేసిరని తేలును. దీని కనుకూలముగ క్రీస్తుపుట్టుటకు ౫, ౬, శతాబ్దములకు అనగా నేటికి ౨౫౦౦ ఏండ్లకు గ్రిందనున్న బోధాయనులు శిష్టులు (ఆర్యులు) ఉత్తర దక్షిణోభయదేశములందుఁ గలరనియు వారివారి యాచారములు (ధర్మశాస్త్రమునకు విరుద్ధములైనను) శిష్టాచారములు గాన నాయాదేశములయం దంగీకరింపవలసిన దనియుఁ జెప్పి కొన్ని దృష్టాంతము లిచ్చిరి. అవి యేవియనః— వింధ్యమొదలు కన్యాకుమారి వఱకు నుండు పంచద్రావిడ (ఘూర్జర, మహారాష్ట్ర, కర్ణాట, కాంధ్ర, ద్రావిడ) దక్షిణ హిందూదేశములలో నుపనయనముగాని పిల్లవానితోను భార్యతోను బొత్తులో నన్నమును దినుటయు, చల్దియన్నమును (తరవాణి) దినుటయు, మేనమామ మేనత్తకూతులను పెండ్లియాడుటయు నను సదాచారము లనాదిగ వచ్చుచున్నవి. కాన వానిని మన శిష్టులంగీకరించిరి. బొచ్చును అమ్మి జీవించుటయు, భంగును ద్రావుటయు, గుఱ్ఱము, కంచరగాడిద లోనగు వానితో వ్యాపారముఁ జేయుటయు, బ్రాహ్మణాదులు శిపాయికొలువులోఁ బ్రవేశించి కత్తిపట్టుకొని జీవించుటయు, సముద్రయానము చేయుటయు నుత్తరదేశశిష్టు లంగీకరించినారు. కాన వానిని మనము నిందింపఁగూడదు. ఇప్పుడు రైళ్లు విమానములు మొదలగు ప్రయాణాది సౌకర్యములు మెండుగా నుండుటచేతను

మన దేశము పరరాజపరిపాలనలో నుండుటచేతను, పర దేశములకు విద్యావాణిజ్యాదుల నిమిత్తమే గాని ధనార్జన, నాగరకత, దేశాభివృద్ధియుఁ గలుగమిని స్వరాజ్య సంపాదనకు ముఖ్యముగ నింగ్లండు మొదలగు దేశములకు నేగి యక్కడనున్న ప్రజలతోడను మంత్రులతోడను నా విషయమై చర్చించుట మిక్కిలియవసరముగనుకను హిందూ స్థానమునందంతటను పైనిచెప్పిన పది యాచారములే గాక యితరాచారములనుగూడ మన మభ్యసింపవలసిన కాలము వచ్చెను. ఈపదింటికిని గౌతముడు సమ్మతింప కున్నను క్రీస్తుపుట్టినవెనుక 14వ శతాబ్దములో నున్నట్టియు శ్రుతి స్మృతివ్యాఖ్యాతయు సర్వజ్ఞుఁడునగు మాధవాచార్యులు పరాశరస్మృతివ్యాఖ్యలోఁగూడ నంగీకరించిరి. నేటికిని వాని ప్రచారము మెండుగఁగలదు.

3 వర్ణోత్పత్తిక్రమము — జాతినిర్ణయము

:o:

3. వర్ణోత్పత్తి సర్వవేదగతమగు పురుషసూక్తములో నిటులున్నది.

"బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్, బాహూరాజన్యః కృతః, ఊరూతదస్య యద్వైశ్యః, పద్భ్యాగ్ంశూద్రోఅజాయత" దీనికర్థము భగవంతుఁడు పురుషరూపము నెత్తి సృష్టిఁజేయుటలో ముఖమున బ్రాహ్మణులను, బాహు

వుల క్షత్రియులను, తొడల వైశ్యులను. పాదముల శూద్రులను బుట్టించెను. పాశ్చాత్యులు దీనియర్థము నిట్లు వివరించిరి. విద్యను, దేహబలమును, ఓర్పును, సేవను వరుసగా మోము, భుజములు, తొడలు, కాళ్లు, సూచించును గాన భగవంతుని యవయవములనుండి నాలుగువర్ణములవారె కలిగినట్లు చెప్పఁబడినదని పురుషసూక్తవాక్యమునకు (దాత్పర్యము, అసలుపురు తెలుపు, యెఱుపు, పసుపు, నలుపురంగులుగలవారనియుఁ బురాణములలో) జెప్పఁబడినది. కాన వర్ణమన రంగు. ఈపురుషసూక్తార్థము తైత్తిరీయ సంహితా బృహదారణ్యకోపనిషత్తులలోఁ గూడ నిట్లు వివరింపఁబడినది.

4. తై. సం. 7 కాం. ప్ర 1. అ 1.

"ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి సముఖత స్త్రివృతం నిరమిమీత తమగ్నిర్దేవతాన్వసృజ్యత, గాయ త్రీఛందోరథంతరగ్ం సామబ్రాహ్మణో మనుష్యాణా మజః పశూనాం తస్మాత్తే ముఖ్యాముఖతోహ్య సృజ్యంతో, రసో బాహుభ్యాం పంచదశన్నిరమిమీతతమిందో్ర దేవతాన్వ సృజ్యతత్రిష్టుప్ఛందో బృహత్॥ 4. సామరాజన్యో మనుష్యాణామవిః పశూనాం, తస్మాత్తేవీర్యావంతో వీర్యాధ్య సృజ్యంత మధ్యతస్సప్తదశం నిరమిమీతతం విశ్వేదేవాదేవతా అన్వసృజ్యంత జగతీఛందో వైరూపగ్ం సామవైశ్యో మనుష్యాణాం గావః పశూనాం, తస్మాత్తఅద్యా అన్నధానాధ్యసృజ్యంత తస్మాద్భూయాగ్ం సోన్యేభ్యో భూయిష్ఠావా,

దేవతా అన్వసృజ్యంతపత్త ఏకవిగ్ంం శన్నిరమిమీంతత మను
ష్టుప్ఛందః॥ 5.
అన్వసృజ్యత వైరాజగ్ం సామశూద్రో మనుష్యాణామశ్వః
పశూనాం తస్మాత్తౌ భూతసంక్రామిణావశ్వశ్చ శూద్రశ్చ
తస్మాచ్ఛూద్రో యజ్ఞేనవక్లృప్తో నవాదేవతా అన్వసృజ్యత
తస్మాత్పాదావుపజీవతః పత్తో హ్యసృజ్యేతాం ప్రాణావై త్రి
వృద్ధమాసః పంచదశః ప్రజాపతిస్సప్తదశస్త్రయ ఇమే
లోకా అసావాదిత్య ఏకవిగ్ంశ ఏతస్మిన్వా ఏతే శ్రితా ఏతస్మి
న్ప్రతిష్ఠితా య ఏవం వేద తస్మిన్నేవ శ్రయత ఏతస్మి
న్ప్రతితిష్ఠతి॥ 6.

5. దీనికి తెనుగు: —

ప్రజాపతి తనకు సంతానము కలుగుంగాక యని కోరెను. అతండు తనముఖమునుండి త్రివృత్తనుస్తోమమును పుట్టించెను. తదనంతరము అగ్నిదేవతను గాయత్రీఛందస్సును రథంతరసామమును మనుష్యులలో బ్రాహ్మణుని పశువులలో మేకనుసృజించెను. ముఖమునుండి పుట్టింపబడినవి గావున నవి ముఖ్యములు. వక్షస్సునుండియు బాహువులనుండియు పంచదశస్తోమమును పుట్టించెను. దానితర్వాత ఇంద్రదేవతను త్రిష్టుప్ఛందస్సును, బృహత్సామమును మనుష్యులలో రాజన్యుని (క్షత్రియుని) పశువులలో గొఱ్ఱెను సృజించెను. కాబట్టియే అవి బలముంగలవి. ఎందులకనంగా బల భాగమునుండి పుట్టినవగుటచే మధ్యభాగమునుండి సప్తదశ

స్తోమము నతఁడే పుట్టించెను. తదుపరి విశ్వదేవులు అను దేవతలను జగతీ ఛందస్సును వైరూపసామమును మనుష్యులలో వైశ్యులను, పశువులలో గోవులను పుట్టించెను. కనుక నవి భోగ్యములు (అనుభవింపఁదగినవి) ఏలననఁగా భోజన పాత్రినుండి పుట్టినవి కాబట్టి. కనుకనే తదితరులకంటె వీరు మిక్కిలిగ నున్నారు. ఏలనన ననేక దేవతలగు విశ్వదేవ గణమునకుఁ దర్వాత నుద్భవించిరి గనుక. ప్రజాపతి పాదములనుండి ఏకవింశస్తోమము నతఁడు పుట్టించెను. తదుపరి అనుష్టుప్ఛందస్సును వైరాజసామమును మనుష్యులలో శూద్రులను పశువులలో గుఱ్ఱమును పుట్టించెను. కనుకనే గుఱ్ఱము శూద్రుఁడు అను రెండును పరులపై నాధారపడి యున్నవి. కనుకనే శూద్రుఁడు యజ్ఞమునకు యోగ్యుఁడు కాఁడు. ఏలనఁగా నతఁడు ఏ దేవతల తరువాతను బుట్టలేదు. అటులగుటవలన వానికాధారము పాదములే. ఏవంవిధ బ్రజాపతి పాదములనుండి పుట్టినాఁడు గనుకను వీని ననుసరించి చాతుర్వర్ణ్యములయొక్కయు, అనులోమ ప్రతిలోమజాతులయొక్కయు నుత్పత్తిజాతి నిర్ణయమును శీర్షిక క్రింద నీశ్రుతులననుసరించి శ్రీస్కాంద పురాణాంతర్గతసూత సంహితీయశివమాహాత్మ్యములోని పండ్రెండవ యధ్యాయ మందిటులు వర్ణింపఁబడినది:— నైమిశీయాః

భగవన్సర్వశాస్త్రార్థ పరిజ్ఞానవతాం వర
జాతినిర్ణయమస్మాకం వదవేదైక దర్శితం ॥౧॥
సూతః వక్ష్యే లోకోపకారాయ జాతినిర్ణయమాదరాత్ ।

అగస్త్యోపిపురాపృచ్ఛత్ప్రిణమ్య వృషవాహనం ॥ ౨॥
పురాసత్త్వేమునిశ్రేష్ఠాః ప్రిళయేవిలయంగతే।
అంధకారావృతే లోకేవిష్ణోరంశోమహాద్యుతిః ॥ ౩॥
సహస్రిశీర్షాభగవాన్ స్థితోనారాయణాభిధః।
క్షీరాబ్ధౌచింతయన్సృష్టింసుష్వాపబ్రిహ్మవిత్తమాః ॥ ౪॥
కదాచిత్పంకజం విప్రాస్తరుణాదిత్య సన్నిభం।
తస్యసుప్తస్య దేవస్య నాభ్యాం జాతం మహత్తరం ॥ ౫॥
హిరణ్యగర్భో భగవాన్ బ్రిహ్మావిశ్వజగత్పతిః।
ఆస్థాయపరమాంమూర్తింతస్మిన్పద్మేసముద్బభౌ ॥ ౬॥
తస్యవేదవిదాంశ్రేష్ఠాబ్రిహ్మణః పరమేష్ఠినః।
మహాదేవాజ్ఞయాపూర్వ్వా సనాసహితాన్ముఖాత్ ॥ ౭॥
బ్రాహ్మణా బ్రాహ్మణస్త్రీభిస్సహజాతా స్తపోధనాః
తస్యహస్తాత్సహస్త్రీభిర్జజ్ఞిరేపృథివీభుజః।
ఊరుభ్యాంసహితా స్త్రీభిర్జాతా వైశ్యాస్త్వనాజ్ఞయా॥
పద్భ్యాంశూద్రాస్సహస్త్రీభిర్జజ్ఞిరేవేదవిత్తమాః।
స్వస్త్రీషుస్వస్యవేదేసమాగేజాతాః స్వ... వేత్ ॥ ౯॥
అపరాసూత్తమా జాతాస్త్వనులోమాః ప్రికీర్తితాః।
ఉత్తమాస్వపరాజ్జాతాః ప్రితిలోమ ఇతిస్మృతాః ॥ ౧౦॥
వర్ణస్త్రీష్వనులోమేనజాతస్స్యాదాంతరాళికః।
వర్ణానుప్రితిలోమేజాతోవ్రాత్య ఇతిస్మృతః॥ ౧౧॥
బ్రాహ్మణ్యాంసధవాయాంయో బ్రాహ్మణేనద్విజోత్తమాః।
జాతశ్చోర్యేణ కుండోసావిధవాయాంతుగోళకః ॥ ౧౨॥
నృపాయాం బ్రాహ్మణాజ్జాతస్సవర్ణ ఇతికీర్తితః।

చౌర్యాదస్యామనేనోద్ధో నామ్నా గక్షత్రిజీవనః ॥౧౩॥
వైశ్యాయాం బ్రాహ్మణాజ్జాతస్త్వంబష్ఠో వేద
విత్తమాః। అస్యామనేన చౌర్యేణ కుంభకారోభిజాయతే॥౧౪॥
ఊర్ధ్వం నాపితఏవా సౌనామ్నా వేదవిదాంవరాః ॥౧౫॥
శూద్రాయాం బ్రాహ్మణాజ్జాతో ద్విజాః పారశవస్మృతః।
చౌర్యేణాస్యాం నిషాదోభూన్నామ్నా వేదార్థవిత్తమాః।
దౌష్యంత్యాం బ్రాహ్మణాజ్జాతో నాపితాఖ్యోభవేద్ద్విజాః।
ఆయోగవ్యాంతు విప్రేణ పింగళో నామజాయతే ॥౧౬॥
విప్రాయాం క్షత్రియాజ్జాతస్సూత ఇత్యుచ్యతే బుధైః।
చౌర్యేణాస్యామనేనోద్ధో రథకార ఇతిస్మృతః ॥౧౭॥
క్షత్రియస్త్రీషు వైశ్యేన భోజశ్చౌర్యాద్ద్విజాయతే।
వైశ్యాయాం క్షత్రియాజ్జాతో మాహిష్యోంబష్ఠసంజ్ఞకః॥
చౌర్యేణాస్యామనేనోద్ధో భవేదశ్వకసంజ్ఞకః।
శూద్రాయాం క్షత్రియాజ్జాతో దౌష్యంతాఖ్యోభవేద్ద్విజాః॥
చౌర్యేణాస్యామనేనోద్ధశూల్లకోభవతిద్విజాః॥
బ్రాహ్మణ్యాం వైశ్యతో జాతః క్షత్తాభవతినామతః
అస్యామనేన చౌర్యేణ మ్లేచ్ఛో విప్రాః ప్రజాయతే ॥౨౦॥
జాతో వైశ్యాత్క్షత్రియాయాం మాకులంగో మాగధశ్చసః।
అస్యామనేనచౌర్యేణపుళిందోజాయతేబుధాః ॥౨౨॥
మణికారస్తు వైశ్యాయాం చౌర్యాద్వైశ్యేనజాయతే।
శూద్రాయాం వైశ్యతో జాత ఉగ్రఇత్యుచ్యతేబుధైః ॥౨౩॥
అస్యామనేన చౌర్యేణనటకారః పరికీర్తితః ॥౨౪॥
శూద్రాద్విప్రాంగనాయాంతు చండాలో నామ...

అస్యామనేన చౌర్యేణ బాహ్యదాసస్తుజాయతే ॥ ౨౫॥
జాతస్స్యాద్రోణిరాజన్యాం వైదేహాఖ్యశ్చపుల్కసః।
అస్యామనేన చౌర్యేణ వేలవాఖ్యోఽభిజాయతే ॥ ౨౬॥
జాతస్స్యాద్రోణి వైశ్యాయాం భవేద్వర్తనశాలికః।
అనేనాస్యాంభవేచ్చక్రి చౌర్యాద్బ్రహ్మవిదాంవరాః ॥ ౨౭॥
చౌర్యాచ్ఛూద్రోణిశూద్రాయాం జాతోమాణవకోభవేత్॥
అంబష్ఠాయాంయఉత్పన్నస్సవర్ణేద్విజోత్తమాః।
నగ్నేయనర్తకాఖ్యశ్చ ఇతిప్రోక్తోమహాత్మభిః ॥ ౨౮॥
కరణాయాంతువిప్రేంద్రామహిషాఖ్యోనిజాయతే।
సతక్షారథకారశ్చప్రోక్తశ్శిల్పీచనర్తకీ ॥ ౨౯॥
లోహకారశ్చమర్తకారశ్చతివేదార్థవేదిభిః।
విప్రాయాముగ్రతోజాతస్సూతవృత్తిఃప్రకీర్తితః ॥౩౦॥
వైశ్యాయాంతేననిష్పన్నస్సాముద్రోనామజాయతే ॥౩౧॥
బ్రాహ్మణ్యాంయోనిషాదేనజాతోనాపికసంజ్ఞితః।
నృపాయాంయోనిషాదేనజాతోనాపితః స్మృతః॥
విప్రాయాంనాపితాజ్జాతోవేణుకఃపరికీర్తితః
రాజ్ఞాయోజనితస్సేకమర్తకారస్సఉచ్యతే ॥౩౩॥
ద్విజోత్తమాయాందౌష్యంతాద్భగలబ్ధఃప్రజాయతే।
వైశ్యాయాంతునిషాదేనసునిషాదోభిజాయతే ॥౩౪॥
బ్రాహ్మణ్యాంమోముని శ్రేష్ఠావైదేహేంపప్రజాయతే।
సనామ్నారజకోజ్ఞేయఃపండితైఃపండితోత్తమాః ॥౩౫॥
ద్విజోత్తమాయాం చండాలాద్యః పుమాన్జాయతేభువి।
శ్వపచస్సతువిజ్ఞేయః సర్వశాస్త్రవిశారదైః॥ ౩౬॥

శ్వపచాద్విప్రకన్యాయాం గుహకో జాయతే సుతః।
వైశ్యాయాం సతు చాండాలాజ్జాతో దంతకపోలకః॥ ౩౭॥
అనేన జాతశ్శూద్రాయాం విప్రాత్ క్షత్రియకస్స్మృతః।
ప్రతిలోమాన్నిషాదాఖ్యాశ్శూద్రాయాం యస్తు భైరవః॥ ౩౮॥
శూద్రాయాం మాగధాజ్జాతః కురుండః ప్రోచ్యతే బుధైః।
నృపాయాం మాగధాజ్జాతః ఖనకః పరికీర్తితః॥ ౩౯॥
ఖనకాద్ద్విజకన్యాయా ముత్పలో నామ జాయతే।
అయోగవేన బ్రాహ్మణ్యాం చర్మకారః ప్రకీర్తితః॥ ౪౦॥
విప్రవ్రాత్యాత్తు విప్రాయాం వందకో నామ జాయతే।
క్షత్రవ్రాత్యాన్నృపాయాంతు జల్లో మల్లశ్చ జాయతే॥ ౪౧॥
మల్లాత్తు పిచ్ఛిలాయాంతు నటాఖ్యో జాయతే భువి।
నటాత్కరణసంజ్ఞస్తు కరణాత్త్వష్ట్రిసంజ్ఞితః॥ ౪౨॥
తేన దర్పణ ఉత్పన్నో నృపాయాం వేదవిత్తమాః।
వైశ్యవ్రాత్యాత్తు వైశ్యాయాం సుధన్వా జాయతే ద్విజాః॥ ౪౩॥
అనేన చౌర్యాత్సంజాతష్షష్ఠో వర్ణాదపి ద్విజాః।
ద్విజన్మా జాయతే తస్మాన్మైత్రో మైత్రాత్తు తత్వతః॥ ౪౪॥
మైత్ర్యాం వైదేహకాజ్జాతస్స మాతంగశ్చ కీర్తితః।
మాతంగాజ్జాయతే సూతః సూతాద్దస్యుః ప్రజాయతే॥ ౪౫॥
దస్యోర్జాతో మునిశ్రేష్ఠాః మాలాకారః సమాఖ్యయా॥ ౪౫॥
ప్రతిలోమనిషాదేన కైవర్తాఖ్యోపి జాయతే॥ ౪౬॥
నీలకారిస్త్రియాం జాత స్త్వయోగేన ద్విజోత్తమాః।
నీలాదివర్ణవిక్రేతా నామ్నా వేదార్థవిత్తమాః॥ ౪౭॥
కారాచారసమాఖ్యాయాం నిషాదేన మునీశ్వరాః।

చర్మజీవీసముత్పన్న స్సర్వవిజ్ఞానసాగరాః॥ ౪౮॥
యుష్మాకంసంగ్రహేణైవ మయోక్తాజాతినిర్ణయః।
యథాగస్త్యప్రముఖతఃపూర్వం మద్గురోరనుశాసనాత్॥ ౪౯॥
స్వజాత్యుక్తం యథాశక్తికురుతే కర్మయఃపుమాన్।
ముక్తిస్తస్యైవసంసారాదితి వేదానుశాసనమ్॥ ౫౦॥
సర్వేషాంజన్మనాజాతిర్నా న్యథాకర్మకోటిభిః।
పశ్వాదీనాంయథాజాతిర్జన్మనై వచనాన్యథా॥ ౫౧॥
సోపిస్థూలస్యదేహస్య భౌతికస్య నచాత్మనః।
తథాపిదేహోహంమానా దాత్మా విప్రాదిసంజ్ఞితః॥ ౫౨॥
స్వస్వరూప పరిజ్ఞానాద్దేహాభిమానఆత్మనః।
అపరిజ్ఞానమప్యస్య బ్రాహ్మణావేదవిత్తమాః॥ ౫౩॥
ఆదిమన్నభవత్యంతంతస్య జ్ఞానేనసువ్రతాః।
జ్ఞానంవేదాంతవిజ్ఞానమితి సద్గురునిర్ణయః॥ ౫౪॥
యస్యాపరోక్ష విజ్ఞానమస్తి వేదాంతవాక్యజం।
తస్య నాస్తినియోజ్యత్వమితి వేదాంతనిర్ణయః। ౫౫॥
వర్ణానామాశ్రమాః ప్రోక్తాః సర్వశాస్త్రార్థవేదిభిః।
తేషాంవర్ణాశ్రమస్థానాం వేదకింకరతాసదా॥ ౫౬॥
అస్తిచేద్బ్రహ్మవిజ్ఞానం స్త్రియోవా పురుషస్యవా।
వర్ణాశ్రమసమాచారస్తస్య నాస్త్యేవసర్వదా॥ ౫౭॥
అవిజ్ఞాయాత్మవిజ్ఞానం స్వవర్ణాశ్రమనాస్తికాః।
జహాతియస్సమూఢాత్మా పతత్యేవనసంశయః॥ ౫౮॥
తస్మాత్సర్వప్రయత్నేన శ్రద్ధయాసహసువ్రతాః।
కర్తవ్యోవర్ణిభిర్ధర్మశ్శ్రౌతస్స్మార్తశ్చముక్తయే॥ ౫౯॥

ఇత్యాకర్ణ్య మునీశ్వరాః శ్రుతిగతం సూతోపదిష్టం పరం
సత్యానంద సుఖప్రకాశ పరమబ్రహ్మాత్మవిజ్ఞానదం।
శ్రుత్వాజాతి వినిర్ణయం సకలలోకాంభోధి పారీంసదా
సత్యాస్తేయదయార్జవాదిసహితాస్తాబభూవుస్థ్సిరం॥

7. దీనికి 'ఆంధ్రసూతసంహిత' లో జాతినిర్ణయమునుగూర్చి, తత్కర్తయగు కొప్పరాజు నరసింగయ్యగారు వ్రాసిన తెనుఁగు:—

క॥ అని కరుణంబల్క సూతుని।
మునివర్యులు పూజఁజేసి ముదములరారన్।
వినయ భయభక్తియుక్తిని।
వినుతించిరి వ్యాసశిష్యు విద్యానిలయున్॥

తే॥ ఇట్లు వినుతించి మాసెందు తెలమితోడ
నమ్రులౌచును జాతినిర్ణయమునూఁ
దెలుపు" మన సూతుఁడిట్లని తెలుపఁదొడఁగ
సకలజగదుపకారంబు సంఘటిలగ॥

సీ॥ సరకంటు డిదెస్సు ఘటజన్మునకుఁదెల్పె
పరిశయకాలంబునఁ బద్మనయనుఁ
డంబోధిశయనించి యభవుఁజంతింపఁగాఁ
దన్నాభిపంకజ ధామమునను
హైరణ్యగర్భాఖ్యుఁ డజుఁడు జన్మించిన
భూతేశునాజ్ఞచేఁ బూర్వవాస
నావృత్తిఁ దద్వదన భుజోరుపదముల
బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రు

లంగనలతోడఁ జనియించిరందు నుత్త
ములకు నధమాంగనలయందుఁ బుట్టినట్టి
వారలను లోమజాతులు వీరికంటె
వ్యత్యయము ప్రతిలోమమో యనఘులార॥

వ॥ మఱియు నిందనులోములంతరాళికులును బ్రతి
లోములు వ్రాత్యులును ననంబడుదురు. సధవయగు బ్రా
హ్మణియందు బ్రాహ్మణునకుఁ జౌర్యంబున జనించినవాఁడు
కుండుఁడనంబడు, విధవయగు బ్రాహ్మణికి బ్రాహ్మణునివలనఁ
బుట్టిన గోళకుఁడనంబడును. దానియందే చౌర్యంబున
జనించిన బాహ్యదాసుండనంబడు, శూద్రునకు రాజాంగన
యందుజనించిన వైదేహ పుల్కసనామంబులుగలవాఁడగు,
దీనియందు చౌర్యంబున జనించినవాఁడు వేలవ్యాఘ్ర్యుండగు,
శూద్రునికి వైశ్యయందు జనించినవాఁడు పత్తనశాలిక నామ
ధేయంబుగలవాఁడగు, దీనియందే చౌర్యంబున జనించివాఁడు
చక్రియనంబడు, శూద్రియందు శూద్రునకు జౌర్యంబునజన్మిం
చినవాఁడుమాణాలికుండగు, సవర్ణునకంబష్టయందు జనించిన
వాఁడాశ్నేయపర్త్రక నామంబులు గలవాఁడగు, కరిణియం
దు మాహిష్యునికి జనించినవాఁడు తక్షయురదకారుఁడును,
శిల్పియును, వర్ధకియును లోలాకారకుండును, గర్మకారుండు
ననంబడు, విప్రాంగనయందుగ్రునకు జన్మించినవాఁడుసము
ద్రుండగు, బ్రాహ్మణియందు నిషాదునకు జన్మించినవాఁడు
నాపితుండగు, నృపాంగనయందు నిషాదువలనజనించినవాఁడు

నాపితుండగు, నృపాంగనయందు నిషాదువలన జనించిన
వాఁడు నాపితుండే యగు, విప్రాంగనయందు నాపితువలన
జనించినవాఁడు వేణుకుండనంబడు, వేణుకునకు రాజాంగన
యందు జనించినవాఁడు కర్మకారకుఁడనంబడు' బ్రాహ్మణి
యందు దౌష్యంతునకు జనించినవాఁడు భాగలబ్ధుండనంబడు,
వైశ్యయందు నిషాదునకు జనించినవాఁడు సునిషాదుండనం
బడు, బ్రాహ్మణియందు వైదేహునకు జనించినవాఁడు రజ
కుండగు, బ్రాహ్మణియందుఁ జండాలునకు జనించినవాఁడు
శ్వపచుండగు, ఆశ్వపచునివలన విప్రాంగనయందు జనించిన
వాఁడు గుహకుండనంబడు, వైశ్యాంగనకు జండాలుని వలన
జన్మించినవాఁడు దంతక, వేలక, సంజ్ఞలు గలవాఁడగు
వాఁడు గోళకుఁడనంబడు, బ్రాహ్మణునకు రాజాంగనయందు
బుట్టినవాఁడు సవర్ణుండగు, చౌర్యంబునఁ బుట్టినవాఁడు క్షత్ర
జీవకుండగు, బ్రాహ్మణునకు వైశ్యయందు జనియించినవం బ
ష్ఠుండు, చౌర్యంబున జనియించినఁ గుంభకారుఁడు, వాఁడే నా
పితుండనియు ననంబడు; శూద్రియందు విప్రునకు జన్మిం
చినఁ బారశవుండగు, చౌర్యంబున నిషాదుండగు, దౌష్యంతికి
బ్రాహ్మణుని వలన జనించినవాఁడు నాపితుండగు, ఆయో
గవియందు విప్రునకు జనించినవాఁడు పింగళుఁడగు, బ్రాహ్మ
ణునికి రాజువలన జనించిన సూతుండగు, చౌర్యంబున రథ
కారుండగు, (క్షత్రియస్త్రీలయందు) క్షత్రియునకుఁ
జౌర్యంబున జనించిన వాఁడు భోజుండగు, క్షత్రియునకు
వైశ్యయందు జనించినవాఁడు మాహిష్యాంబష్ఠ సంజ్ఞలు

గలవాఁడగు, దానియందు చౌర్యంబున జనించినచిర సంజ్ఞుం
డగు. శూద్రియందు క్షత్రియునకు జన్మించినవాఁడు గౌష్యం
తుఁ డనంబడు, దానియందే చౌర్యంబున జనించిన వాఁడు
శాలీనుండనంబడు, బ్రాహ్మణియందు వైశ్యునకు జనిం
చినవాఁడు క్షత్తయనంబడు, దానియందే చౌర్యంబున జనిం
చినవాఁడు మ్లేచ్ఛుండగు, రాజాంగనయందు వైశ్యునకు
జనించినవాఁడు శాలిక,మాగధ, సంజ్ఞలు గలవాఁడగు, దాని
యందే చౌర్యంబున జనించినఁ బులిందుం డనంబడు, వైశ్య
యందు వైశ్యునకుఁ జౌర్యంబున జనించిన వాఁడుమణికార
కుండనంబడు, శూద్రియందు వైశ్యునకు జనించినవాఁడు
గు్రిండనంబడు, దానియందేచౌర్యంబున జనించిన నటకారుం
డగు, శూద్రునకు విప్రాంగనయందు జనించినవాఁడు చండా
లుండగు, వీనివలన శూద్రాంగనయందు జనించినవాఁడు శ్వ
పచుండనంబడు. ప్రతిలోమ నిషాదులకు శూద్రియందు
శైరివు లుదయించిరి, మాగధునలన శూద్రియందు జనిం
చినవాఁడు కుకుందుండనంబడు, నృపాంగనయందు మాగధుని
వలన జనించినవాఁడు ఖనకుండనంబడు, ఆఖనకుని వలన
రాజకన్యకయందుద్బంధుఁ డుదయించె, ఆయోగవునికి రాజ
కన్యయందుఁ జర్మకారుండు బుట్టె, విప్రవ్రాత్యునకు విప్రాం
గనయందు వందికుండు పుట్టె, క్షత్రివ్రాత్యునకు క్షత్రాం
గనయందు మల్లుకుండు పుట్టె, మల్లునివలనఁ బిచ్ఛలుండును
వానివలన నటుండును.నుదయించిరి, నటునికిఁ గరణుండును, గర
ణునివలనఁ గర్మసంజ్ఞుండును, వానివలన నృపాంగనయందు

ద్రమిళుండును, వైశ్యవ్రాత్యునికి వైశ్యయందు సుధన్వుండును, బుట్టిరి, వానికవార్యుండును, వానికి భారుషుండును, వానికిద్విజన్ముండును వానికిమైత్రుండును, వానికిసాత్వతుండును, వానికి మాతంగుడును. వానివలనసూతుండును, వానివలన దస్యుండును, వానివలన మాలాకారుండును, బ్రతిలోమనిషాదునివలన గైవర్తుండును, మాలాకారస్త్రీయందాయోగుని వలన నీలాదివర్ణ విక్రాంతయును, కారొచారు సమాఖ్యయందు నిషాదువలనఁ జర్మజీవియుం జనించిరి. విజ్ఞానసాగరు లారా! సంగ్రహంబుగా మద్గురు శాసనంబున నగస్త్యునివలన వినిన జాతినిర్ణయంబు మీకెఱింగించితి; స్వజాత్యుక్త కర్మంబీశ్వరార్పణంబుగా యథాశక్తింజేసిన పురుషుండు దానివలన ముక్తి గాంచు. ఇదేవేదానుశాసనంబు, సకల జనంబులకు స్వజాతి ధర్మవిహీనంబుగా గర్మకోటులొనర్చిన నైన ముక్తి లేదు, ఇది వేదార్థ నిశ్చయంబు. పశ్వాదులకుంబోలె భౌతికంబులగు స్థూల శరీరంబులకు జాతిభేదంబు లేదు. ఈ దేహంబే నేనను నహంభావంబున నాత్మకునిషాదిజాతిభేదంబులేర్పడియె. స్వస్వజ్ఞానంబు లేమి దేహాభిమానంబు బాయకుండురు. అట్టిజ్ఞానంబు వేదాంత నిశ్చితంబు. అదియు సద్గురూపదేశంబునఁగలుగు. ఎవ్వాని కపరోక్ష జ్ఞానంబు గల్గు వానికి విధినిషేధంబులు లేవు. ఇది వేదనిశ్చితంబు. వర్ణాశ్రమాచారపరులు, వేదకింకరు లగుదురు. స్త్రీ పురుషులం దెవ్వరికైన బ్రహ్మవిజ్ఞానం బపరోక్షంబుగా గలుగు వారలకు వర్ణాశ్రమాచార ధర్మం బెంత మాత్రంబునుం

బనీలేదు. గురూక్తంబుగా నెఱుంగకసర్వవర్ణాశ్రమాచార ధర్మంబులు వదలినవారు ఘోరనరకంబులం గూలుదురు. అట్లుగావున సర్వప్రయత్నంబుల సర్వకాలంబును సర్వ వర్ణాశ్రమ మంబులవారు శ్రౌతస్మార్తకర్మంబులు శ్రద్ధాశక్తులై నడుపవలయు. అట్లయినఁ గ్రమంబుగా ముక్తిబడయు దురనిసూతుండూరకుండె.

8. బ్రహ్మవలన బ్రాహ్మణులు గలిగినట్లును, క్షత్రియ వైశ్య శూద్రులు బ్రాహ్మణజాతివలన గుణకర్మనిమిత్తమునఁ గలిగినట్లును శుక్లయజుర్వేతగత బృహదారణ్యోపనిషత్తులోని 1-4-11,12,13,14,15ల లోని వాక్యములలో నున్నది: (అగ్ని దేవత బ్రాహ్మణుఁడనియు, ఇంద్ర, వరుణ, పర్జన్య, మృత్యువులు, క్షత్రియులనియు, వసు, రుద్ర, ఆదిత్యగణములు, విశ్వేదేవులు, మరుత్తులు, వైశ్యులనియు, పూషణ అను దేవత శూద్రుఁడనియు నీశ్రుతి చెప్పుచున్నది.)

9 (బ్రహ్మవా ఇదమగ్రఆసీదేకమేతవదేకగ్ం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయోరూపమత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవతాక్షతాణీంద్రో వరుణస్సోమోరుద్రః పర్జన్యోయమోమృత్యు రీశా నతితస్మాత్ క్షత్రాత్పరం నాస్తితస్మాద్బ్రాహ్మణః క్షత్రియమధస్తాదుపాస్తే, రాజసూయే క్షత్రఏవతద్యశోదధాతి సైషాక్షత్రియస్య యోనిర్యద్బ్రహ్మతస్మాద్యద్యపిరాజా పరమతాం గచ్ఛతి బ్రహ్మైవాంతత ఉపనిశ్రయతి స్వాం యోనిం యఉపనగ్ం హినస్తిస్వాగ్

సయోనిమృచ్ఛతి సపాపీయాన్భవతి యథా- శ్రేయాగ్ం
సగ్ంహిగ్ంసిత్వా''.11. సనైవవ్యభవత్సవిశమసృజతయా
న్యేతాని దేవజాతాని గణశఆఖ్యాయంతేవసవోరుద్రా
ఆదిత్యావిశ్వేదేవామరుతఇతి.12. సనైవవ్యభవత్సశౌద్రం
వర్ణమసృజత పూషణమియం వైపూషేయగ్ం హీదగ్ం
సర్వంపుష్యతి యదిదంకించ.13. సనైవవ్యభవత్తచ్ఛ్రేయో
రూపమత్యసృజతధర్మం తదేతత్ క్షత్త్రస్య క్షత్త్రంయద్ధర్మస్త
స్మాద్ధర్మాత్పరం.14. తదేతద్బ్రహ్మక్షత్త్రంవిట్ శూద్రస్త
దగ్నినైవదేవేషు బ్రహ్మభవద్బ్రాహ్మణో మనుష్యేషు
క్షత్త్రియేణ క్షత్త్రియోవైశ్యేనవైశ్యశ్శూద్రేణశూద్రః.15.

9. అనఁగా సృష్టికాలమున దేవతలలో అగ్నిరూపమెత్తిన
బ్రహ్మ మనుష్యులలో బ్రాహ్మణుఁడుగ మారెను. తర్వాత
వారి కర్మపరిపాలనముకొఱకు బ్రాహ్మణులవలన క్షత్త్రియు
లను, ధాన్యాది సంపాదనముకొఱకు బ్రాహ్మణులవలన
వైశ్యులను, బ్రాహ్మణకర్మపోషణముకొఱకు వారివలన
శూద్రులను బుట్టించి, వర్ణవిభాగముఁ జేసెను. కాన మొదట
నొకటియె వర్ణమనియు, రానురాను బ్రాహ్మణులు విస్తరించిన
కొలఁది పరులగు మ్లేచ్ఛాదులు వారి నాక్రమింప వారిశ్రౌ
తాదికర్మలను జెడకుండ జేయుటకు రాజులును భూమినుండి
పంట పండించి దేశీయులకద్దాని వ్యాపింపఁజేసి ధనసమృద్ధి
జేయుటకు వైశ్యులను, వారిముగ్గురిని సేవించుకొఱకు శూ
ద్రులను, నాబ్రాహ్మణులలోనివారె వారి గుణకర్మముల
నాశ్రయించి యుదయించినట్లు శ్రుతి చెప్పుచున్నది.

10. దీనియర్థమునే భగవద్గీత యనువదించుచున్నది. (గీ4అ 1౩శ్లో), బృహదారణ్యశ్రుతిని భారతాదుల ననుసరించి దేవతలలోఁగూడ బ్రాహ్మణాది వర్ణవిభాగముఁ గలదని శంక రామానుజులును, శ్రుతప్రకాశాచార్యులును, వ్యాఖ్యఁజేసిరి. జ్యోతిశ్శాస్త్రములవలనఁ గూడ గ్రహములలో వర్ణవిభాగ మున్నట్లు గానుపించును. ద్వైతాద్వైతాచార్యలీ శ్రుతులు దేవతావర్ణవిభాగవిషయమై యర్థవాదములని నుడివి మనుష్యులలోని బ్రాహ్మణాది వర్ణులకు నగ్నియిం ద్రాది దేవతలధిష్ఠాతలుగాన వారివర్ణములుగూడ నాదేవత లకు నుపచారకములుగ బ్రయోగింపఁబడినవనిరి. శంకరులు గీతాభాష్యములో(గీ4–11)శ్లోకములో మనుష్యలోకములో మాత్రమే వర్ణవిభాగము గలదని వ్రాసిరి. రామానుజులు "మానుషేలోకే" అనువాక్యము స్వర్గమునుఁగూడఁ దెలియ జేయుననిరి. కాన దేవతలలో వర్ణవిభాగమున్నను లేకున్నను, మనుష్యజాతిలో నున్నట్లు స్పష్టము.

11. భాగవత పంచమ స్కంధములో జంబూ ద్వీపము నందువలెఁ దక్కిన 5 ద్వీపములలోఁగూడ చాతుర్వర్ణములు కలవని యున్నది.

1 జంబూ ద్వీపములో :— బ్రాహ్మణుఁడు, క్షత్రియుఁడు, వైశ్యుఁడు, శూద్రుఁడు.

2 ప్లక్ష ద్వీపములో :— (భాగ. 1 స్కం. 20 అ. 5శ్లో. హంసుఁడు, పతంగుఁడు, ఊర్ధ్వాయనుఁడు, సత్యాం గుఁడు.

3 శాల్మలీ ద్వీపములో (భాగ 5 స్కం. 20 అ. 9 శ్లో.)
శ్రుతిధరులు, వీర్యధరులు, వసుంధరులు, ఇషుంధరులు.

4 కుశ ద్వీపములో— (భాగ. 5 స్కం. 20 అ. 15 శ్లో.)
కుశలులు, కోవిదులు, అభియుక్తులు, కులకులు.

5 క్రౌంచ ద్వీపములో— (భాగ. 5 స్కం. 30 అ. 21 శ్లో)
గురువు, ఋషభులు, ద్రవిణులు, సేవకులు.

6 శాక ద్వీపములో— (భాగ. 5 స్కం. 20 అ. 32 శ్లో)
ఋతవ్రతులు, సత్యవ్రతులు, దానవ్రతులు, అనువ్రతులు.

7 పుష్కర ద్వీపములో— (భాగ. 5 స్కం. 30 అ. 32 శ్లో)
ఒకటియే వర్ణమున్నది.

కాన బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులవలె నితర ద్వీపములలోఁగూడ వర్ణవిభాగముండుట సహజము. అట్లు లేనియెడల సంఘములోని వ్యవహార వ్యవస్థ బాగుగ నుండనేరదు.

12. పైన నుదాహరించిన బృహదారణ్య శ్రుత్యర్థమును మహాభారత పురాణాదులుగూడ ననువదించుచున్నవి.

శ్లో॥ నవిశేషోఽస్తి వర్ణానాం । సర్వంబ్రాహ్మ మిదంజగత్ ।
బ్రాహ్మణా పూర్వసృష్టంహి । కర్మభిర్వర్ణతాంగతం।
కామభోగప్రియా స్తీక్ష్ణాః । క్రోధనాః ప్రియసాహసాః।
త్యక్తస్వధర్మా రక్తాంగా । స్తేద్విజాః క్షత్రతాంగతాః।
గోభ్యోవృత్తిం సమాస్థాయ । పీతాఃకృష్యుపజీవినః।

స్వధర్మాన్నానుతిష్ఠంతి । తేద్విజావైశ్యతాంగతాః।
హింసానృతప్రియాలుబ్ధా । స్సర్వకర్మోపజీవినః।
కృష్ణాశ్శౌచపరిభ్రష్టాస్తే । ద్విజాశ్శూద్రతాంగతాః।
ఇత్యేతైః కర్మభిర్వ్యస్తా । ద్విజావర్ణాంతరంగతాః।
మ. భార. శాంతి. 188 అ.

శాంతిపర్వములోని 189 అధ్యాయములో బ్రాహ్మణక్షత్రియ శూద్ర మ్లేచ్ఛ పిశాచ రాక్షసాదుల గుణకర్మలను జెప్పి తుదకు

"శూద్రేచైతద్భవేల్లక్ష్యం ద్విజేతచ్చనవిద్యతే,
నవైశూద్రోభవేచ్ఛూద్రో బ్రాహ్మణోనచబ్రాహ్మణః॥"

అని భృగువు భరద్వాజులతోఁ జెప్పెను. ఇచ్చట "శూద్రేచేతి ఏతత్సత్యాది సప్తకం ద్విజేత్రైవర్ణికే ధర్మఏవ వర్ణవిభాగేకారణం, నజాతిరితి", అని నీలకంఠవ్యాఖ్య. కాన జాతితెలియనప్పుడు సత్యశౌచాది గుణములవలననే వర్ణము నిర్ణయింపనగు. అట్లే సత్యము పలికినందువలన సత్యకాము జాబాలి బ్రాహ్మణుండని నిర్ణయింపఁబడినట్లు ఛాందోగ్యశ్రుతి చెప్పుచున్నది.

13 పూర్వోదాహృత శాంతిపర్వగతాధ్యాయార్థమును వాయు, పాద్మ, గారుడ, వామన, నృసింహాదిపురాణముల ననువదించుటయేగాక యీయర్థమునేశంకరులుసర్వసిద్ధాంత సంగ్రహములో వ్యాసమతమని యీతీరున వివరించిరి:—

శ్లో॥ చతుర్వ్యూహాత్మకో విష్ణుశ్చతుర్ధావాఽకరోజ్జగత్।

బ్రహ్మక్షత్రియవిట్ఛూద్రాం శ్చాతుర్వర్ణ్యాన్ గుణాత్మకాన్ ।
[illegible] ప్రీత్యా [illegible] సితః।
[illegible] స్వధర్మ[illegible]హితానాం కర్మసమీరితం।
[illegible]స్మిన్నవ[illegible] చాతుర్వర్ణ్యం గుణాత్మకః।
మోహమధర్మధికా[illegible] సిద్ధయో మునిః భవ్యధాత్ ।
సకర్మదేహాత్తా యోగి[illegible] కాంక్షేష్వనుక్రమాన్ ।
ప్రవర్తయతి తత్[illegible] పాకక్రమంవిదన్ ।
ఋజవ[illegible] ప్రహ్వావంతో దయాన్వితాః।
స్వకర్మనిరతా యేస్యు[illegible] ద్విజేషు ద్విజ[illegible]తయః।
కామభోగప్రియా [illegible] క్రోధనాః ప్రియసాహసాః।
[illegible] స్వధర్మ[illegible]గా[illegible] క్షత్రియతాంగతాః।
[illegible]వృత్తి సమహాధాయుతాః కృష్యుపజీవినః।
[illegible] స్వకర్మ [illegible] వైశ్యతాంగతాః।
హింసా[illegible] శూద్రాన్ [illegible]పజీవినః।
[illegible] శూద్రతాంగతాః॥
(47—54 శ్లోకములు.)

14. [illegible]సిద్ధమునగా:—

నాలుగు వ్యూహములు (వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్నా నిరుద్ధులు) లను పేరులుగల విష్ణువు జగత్తును నాలుగు విధములు (ఉద్భిజ, స్వేదజ, అండజ, జరాయుజములు)గను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను వారివారిగుణాను

సారముగను సృజించెను. బ్రాహ్మణుని వర్ణము తెలుపు, క్షత్రియునివర్ణమెఱుపు, వైశ్యునివర్ణము పసుపు, శూద్రుని రంగు నలుపు. వారి వర్ణాశ్రమ ధర్మములు ధర్మ శాస్త్ర మందు వివరింపఁబడినవి. ప్రతివర్ణమువారికి మోక్షమును బొందు నధికారముగలదని చెప్పుటకుఁ బ్రతివర్ణములో గుణముల ననుసరించి నాలుగు వర్ణముల స్వభావము గలవారున్నారని వేదవ్యాసులు సెలవిచ్చిరి. వారి కర్మ పరిపాక క్రమముననుసరించి వేదోక్తకర్మకాండయందుఁ గొందఱకు దేవతా కాండయందుఁ గొందఱకు జ్ఞానకాండయందుఁ గొందఱకు నభిరుచిఁగల్గించి వ్యాసులు వారిని బ్రవేశపెట్టించెను. బ్రాహ్మణజాతిలోఁ బుట్టినవారిలో న్యాయవర్తనముఁ గలవారు, శుద్ధమగు వర్ణకాంతిఁ గలవారు, ఓర్పు, గలవారు దయాళువులు, స్వధర్మనిరతులు మాత్రమే నిజమైన బ్రాహ్మణులు. తమకిష్టములగు విషయముల ననుభవింప నాసపడువారు, తీక్ష్ణులు, కోపముఁగలవారు, సాహసులు, స్వధర్మములను వదలిన వారు, ఎఱుపు రంగు దేహకాంతిఁ గలవారగు బ్రాహ్మణ జాతివారే క్షత్రియులైరి. పసువులను బాలించువారు, పచ్చరంగు గలవారు, వ్యవసాయ వృత్తివలన జీవించువారు, (కాని) స్వకర్మమును జేయనివారగు బ్రాహ్మణ జాతివారే వైశ్యులయిరి. భూతహింసను గావించువారు, అసత్యము నాడువారు, అల్పులు, తమ పొట్టకొఱకేపనినైనను జేయువారు, నల్లనివారు, శౌచము లేనివారు,నగు బ్రాహ్మణజాతి వారె శూద్రులయిరి.

4 వర్ణోత్పత్తి కాలము

15. వర్ణోత్పత్తి కాలమును గూర్చి భగవానులగు శ్రీకృష్ణులు ఉద్ధవుని కిట్లు సెలవిచ్చిరి. (భాగ. 11 స్కం. 17 అ. 8–14 శ్లో.)

శ్లో॥ 'ధర్మ్య ఏష తవ ప్రశ్నో నైశ్రేయసకరో నృణాం
వర్ణాశ్రమాచారవతాం తముద్ధవ నిబోధ మే
ఆదౌ కృతయుగే వర్ణో నృణాం హంస ఇతి స్మృతః
కృతకృత్యాః ప్రజాజాత్యా తస్మాత్కృతయుగం విదుః
వేదః ప్రణవ ఏవాగ్రే ధర్మోఽహం వృషరూపధృక్
ఉపాసతే తపోనిష్ఠా హంసం మాం ముక్తకిల్బిషాః
త్రేతాముఖే మహాభాగ ప్రాణాన్మే హృదయాత్త్రయీ
విద్యా ప్రాదురభూత్తస్యా అహమాసం త్రివృన్మఖః
విప్రక్షత్రియవిట్శూద్రా ముఖబాహూరుపాదజాః
వైరాజాత్పురుషాజ్జాతా య ఆత్మాచారలక్షణాః
గృహాశ్రమో జఘనతో బ్రహ్మచర్యం హృదో మమ
వక్షస్థలాద్వనేవాసో న్యాసశ్శీర్షణి సంస్థితః
వర్ణానామాశ్రమాణాంచ జన్మభూమ్యనుసారిణీః
ఆసన్ప్రకృతయో నృణాం నీచైర్నీచోత్తమోత్తమాః॥'

16. వీని తెలుగర్థమిది:— ఉద్ధవా, నీప్రశ్నంబు ధర్మావిరుద్ధంబు. వర్ణాశ్రమాచారవంతులైన నరులకు

మోక్షదాయకంబు. దానిం జెప్పెద నాకర్ణింపుము. కల్పాది యందలి కృతయుగంబునందు నరుల వర్ణము హంసాఖ్యం బయ్యె. అందు జనులు జన్మమాత్రముననె కృతకృత్యులైరి. కావున నయ్యుగంబు కృతంబనం బరగె. తొలుతఁబ్రణవ మొక్కండే వేదంబు. వృషభరూపధరుండైన నేను ధర్మంబు. జనులు తపోనిష్ఠులయి ముక్తకల్మిషులయి హంసరూప ధరుండైన నన్నుపాసింతురు. పిదపఁ ద్రేతాయుగంబునఁ నా హృదయమునుండి త్రయీవిద్య యావిర్భవించుటకు హోతాధ్వర్యూద్గాత్రములఁ ద్రిరూపంబైన యజ్ఞంబునే నైతి. అప్పుడు నా వైరాజపురుషుని ముఖబాహూరుపాదముల నాత్మాచార లక్షణంబులతో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు జనించిరి. మదీయజఘన హృదయ వక్షస్థల శీర్షములం గ్రమమున గార్హస్థ్య బ్రహ్మచర్యవనస్థా సన్న్యాసాశ్రమంబులుదయించె. జన్మస్థానములకుఁ దగినట్లు నరులకు వర్ణాశ్రమంబులు, నీచోత్తమ మధ్యమ ప్రకృతులేర్పడెను. కాన వేద యజ్ఞ వర్ణాశ్రమంబులు నీచోత్తమమధ్యమ ప్రకృతులేర్పడియె. కాన వేదయజ్ఞ వర్ణాశ్రమ ధర్మములు త్రేతాయుగమునుండి మన దేశములోఁ బ్రచారము గలిగినట్లు దీనివలనఁ దేలును. భూతభవిష్యద్వేదులును యోగసిద్ధులుగు అనిబిసెంటమ్మ లెడ్బీటరుగార్లు (Man Etc.) మానవోత్పత్తి వృద్ధియను నింగ్లీషుగ్రంథములో (334—335 పుట) జగత్సృష్టి పిదపఁ జాలకాలము క్రిందట నీదేశములో నార్యుల వ్యాప్తి గలిగినట్లు వ్రాసిరి. ఇప్పటికి షుమారు

11500 సం॥ల క్రింద నార్యులు వారిజన్మభూమినుండి ఆఫ గనిస్థానము బెలూచిస్థానమును ప్రవేశించి అక్కడ 2000 సం॥లుండి పిదప భరతఖండమునకు రాసాగిరి. అక్కడ చాల మంది అట్లాంటియను, అట్లాంటిక్ లెమోరియన్ జాతులుండుటచే వారితో, నార్యులు సంబంధముచేయు భీతి యావహిల్లి వివాహము చేయకూడదని వైవసత్వమను వాజ్ఞచే నిప్పటికి సుమారు 8000 సం॥ల క్రిందట వర్ణవ్యవస్థ నేర్పాటుచేయఁబడినది. మొదట బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులను మూఁడు వర్ణములనే మనువేర్పర్చిరి. బ్రాహ్మణులు శుద్ధార్యులు, క్షత్రియులు ఆర్యులును(Aryans) టాల్టెక్కులు (Tallecs)ను, గలిసిన సంతతివారు. వైశ్యులార్యులతోఁ గలిసిన మంగోలియనుల సంతతివారు. అక్కడనుండి యీజాతులకు వర్ణములనురంగులేర్పడినవి. స్వచ్ఛులగు నార్యులు (బ్రాహ్మణులు, తెల్లవారు. ఆర్యులు, టాల్టెక్కులు కలిసిన మీఁద పుట్టినక్షత్రియులరంగు ఎఱుపు. ఆర్యమంగోలియనుల మిశ్రము వలనఁ గలిగిన వైశ్యులరంగు పసుపు. మొదట నీమూఁడు వర్ణములవారు పరస్పరము పెండ్లియందు నంగీకరించిరి. తరువాత నేవర్ణమువారా వర్ణమువారితో మాత్రమే పెండ్లి చేసికొను నియమము నంగీకరించిరి. పిదప నార్యులు కాని వారికందఱకు శూద్రులని పేరుగలిగెను. ఈశూద్ర దేహములలోఁ గూడఁ గొంతవఱకు నార్యరక్తము వ్యాపించినది. కొండవారిలో చాల మందిలో నార్యరక్తము కొంత ప్రసరించినది. కొందఱుపూర్తిగ నార్యులే,

5. వర్ణవిభాగము గుణకర్మానుసరణము

17 ఈవర్ణధర్మములకు గారణములు వానిని జేయువారి పూర్వగుణకర్మములని భగవంతు లర్జునునకు "చాతుర్వర్ణ్యంమయాసృష్టం గుణకర్మవిభాగశః" (గీ 4. 10 శ్లో) అని సెలవిచ్చిరి. దానికిఁ బ్రమాణముగా "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" లోనుగాగల శ్రుతులను శంకరాచార్యులుదాహరించిరి. ఆనందగిరులు వర్ణాశ్రమ ధర్మోత్పత్తియు దాని హేతువులు నీశ్లోకములోఁ జెప్పఁ బడినవనిరి. దీనిలోని గుణశబ్దమునకు సత్త్వరజస్తమములని శంకరభాష్యము.

బ్రాహ్మణక్షత్త్రియవిశాం శూద్రాణాంచపరంతప।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః॥

గీ, అ, 18 శ్లో 41.

ఇక్కడ స్వభావ శబ్దమునకు మూఁడర్థములను శంకరులు స్వీకరించిరి. 1 స్వభావమనః—ఈశ్వరప్రకృతియు, త్రిగుణాత్మకమును, నగుమాయ. 2 బ్రాహ్మణాదిస్వభావమునగు సత్త్వాదిగుణ వికారము కారణము (3) పూర్వజన్మమందుఁ జేసిన కర్మముయొక్క వాసనారూపమగు సంస్కారము. ఆసంస్కారము ప్రాణులిప్పటి జన్మమునఁ జేయఁబోవు కార్యములను బ్రకటించును. కాన దానిని స్వభావమందురు. ఆస్వభావము గుణములకు హేతువు. దీనికి ఆనందగిరి యిట్లు టీకనువ్రాసెను. ప్రాణులపూర్వజన్మవాసన

యీపప్రకృతి జన్మలో నభివ్యక్తములగు ప్రాణుల సత్త్వాది గుణములకు నిమిత్తకారణము. ఆగుణములకు నుపాదాన కారణము ప్రకృతి. ‘‘ప్రకృతిజైర్గుణైః’’ గుణములు కారణములేనిది పుట్టవుకనుక వాని యుభయకారణములను ఆనందగిరులు తెలుపఁజేసిరి. సాంఖ్యులు గూడ నాత్మలు గుణకర్మవశముచే బ్రహ్మమొదలు స్థావరమువఱకు సృష్టిలో నుండు రూపములను ధరించుచున్నారనిరి. సర్వసిద్ధాంత సంగ్రహములోని 30వ శ్లోకమును జూడుఁడు:-

‘‘ఆత్మానః ప్రళయే లీనాః ప్రకృతౌ సూక్ష్మదేహినః।
గుణకర్మవశాద్బ్రహ్మస్థావరాంతస్వరూపిణః ॥

ప్రళయములో జీవులు తమ సూక్ష్మదేహములతోఁ బ్రకృతియం దీనమై వాని గుణకర్మముల ననుసరించి సృష్టిలో బ్రహ్మమొదలు స్థావరమువఱకు నుండు దేహములను బొందుచున్నవి.

— o —

6 వర్ణపరిణామము - తత్కారణము

18 సాధారణముగా నొక వర్ణమువారు మఱియొక వర్ణముగా మారుటలేదు. ఈనియమమునకు హేతువు వారి సూక్ష్మశరీరములలోని భూత సూక్ష్మముల భేదములని అనిబెసెంటమ్మగారు The Peigree of man అను గ్రంథములో వ్రాసిరి. వర్ణాశ్రమ ధర్మానుష్ఠానము బాగుగా

మన్నప్పుడే యీ నియమమున కపవాద మరుదుగా గలిగినట్లు విశ్వామిత్ర ఋష్యశృంగులే దృష్టాంతములు. కాన నొక జన్మమందే వర్ణముమారుట ఉత్కట పుణ్యపాప కర్మల వలనఁ గలుగునని మనువుకూడ తన స్మృతిలో నిట్లు సెల విచ్చెను.

"తపోబీజప్రభావైస్తుతే గచ్ఛంతియుగేయుగే
ఉత్కర్షంచాఽపకర్షంచ మనుష్యేష్విహజన్మతః॥"
శనకైస్తుక్రియాలోపాదిమాః క్షత్రియజాతయః।
వృషలత్వంగతాలోకే బ్రాహ్మణాదర్శనేనచ॥
పౌండ్రకాశ్చౌడ్రద్రవిడాః కాంభోజాయవనాశ్శకాః॥
పారదాపహ్లవాశ్చీనాః కిరాతాదరదాశ్శకాః॥ (10-42-44)

నాలుగుజాతులలోఁ బుట్టినవారును, ప్రతిలోమానులోమజాతులందుదయించిన వారును, (విశ్వామిత్రుని వలె) దపఃప్రభావముచేతను, (ఋష్యశృంగునివలె) బీజప్రభావము చేతను నన్నియుగములందు నుత్కృష్టతను బొందుచున్నారు. అట్టి ప్రభావములేనందున నీజన్మమందే తక్కువ వర్ణమును బొందుచున్నారు. బ్రాహ్మణుని సేవింపకపోవుట చేతను, ఉపనయనము మొదలగు కర్మల లోపముచేతను మీఁదఁజెప్పఁబడిన క్షత్రియ జాతులు నానాట శూద్రత్వమును బొందిరి. పౌండ్రకము, ఓఢ్రము, ద్రవిడము, కాంభోజము, యవనము, పారదము, శకము, అను దేశముల నేలిన వారందఱు మీఁదఁ జెప్పినట్లు శూద్రులయినారు. విశ్వామిత్రుని తల్లి పొరబాటున బ్రాహ్మణచరువునుదిని గర్భము ధరించి యుం

దతఁడు పుట్టుటచే నా జన్మమునందే విప్రత్వము వచ్చినది. కాని యతని తపఃప్రభావముచే రాలేదని కొందఱు పెద్దలు సెలవిచ్చిరి. ఈ గాథలు భారతానుశాసన భాగవత నవమ స్కంధ పంచదశాధ్యాయములలోను గలవు. విప్రబీజమే విశ్వామిత్రుని బ్రాహ్మణ్యమునకు హేతువైనచో నీతఁడు పుట్టినప్పటి నుండి క్షత్రియుఁడేలయయ్యె? తరువాతఁ దనతపస్సుచే బ్రాహ్మణ్యము వచ్చినట్లు చెప్పు శ్రుతిస్మృత్యాదులకు గతియేమి? 'విశ్వామిత్ర తపస్తేపే నోన్నృపే పుత్రస్యామిత్ర' అను శ్రుతి, వక్ష్యమాణమనుస్మృతిలోని (7–42) శ్లోకమునకు బలముగా వ్యాఖ్యాత లుదాహరించిరి. 'పృథుస్తు వినయాద్రాజ్యం ప్రాప్తవాన్ మనురేవచ। కుబేరశ్చధనైశ్వర్యం బ్రాహ్మణ్యం చైవగాధిజః॥' శ్రుతిస్మృతి విధ్యుక్తాచరణముచేతను, తన్నిషిద్ధమును సేవింపక పోవుటచేతను, గలిగిన తపస్సును వినయముచే క్షత్రియజన్మమునందే గాధిపుత్రుఁడగు విశ్వామిత్రునకు, బ్రాహ్మణ్యము సిద్ధించెనని టీకాకారులు వ్రాసిరి. భారత శల్యపర్వములోని బలరామ తీర్థయాత్రా వర్ణనములో సింధుద్వీపుఁడు, దేవాపి, విశ్వామిత్రుఁడు, క్షత్రియవర్ణములోఁ బుట్టియును తపోతిశయముచేతను, పృథూక తీర్థస్నాన మహిమచేతను, బ్రాహ్మణ్యముఁ బడసిరని యున్నది. వన పర్వములోని ధర్మరాజ తీర్థయాత్రా వర్ణనములో లోమశర్షిబ్రహ్మతీర్థ విశ్వామిత్రాది తీర్థస్నాన తపోమహిమలచే బ్రాహ్మణత్వ మబ్బునని చెప్పె. మఱియు, విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యమిట్లు కలిగె

అని శ్రీవాల్మీకి తమ రామాయణ బాలకాండములోని 65 సర్గలోనిట్లు వర్ణించిరి;—

శ్లో॥ తతస్సురగణాస్సర్వే। పితామహపురోగమాః॥ 18
విశ్వామిత్రం మహాత్మానం। మధురం వాక్యమబ్రువన్।
బ్రహ్మర్షేస్వాగతంతేస్తు। తపసాస్మ సుతోషితాః॥ 19
బ్రాహ్మణ్యంతపసోగ్రేణ। ప్రాప్తవానసికౌశిక। 20
బ్రహ్మపుత్రోత్రమామేవం। వదతుదేవతాః।

* * * * *

యద్యయం పరమః కామః। కృతో యాంతు సురర్షభాః॥ 24
తతః ప్రసాదితో దేవై। ర్వసిష్ఠో జపతాంవరః।
సఖ్యంచకార బ్రహ్మర్షి। రేవమస్త్విచ మబ్రవీత్॥ 25
బ్రహ్మర్షిస్త్వంనసందేహః। స్సర్వం సంపత్స్యతేతవ।
ఇత్యుక్త్వా దేవతాశ్చాపి। సర్వాజగ్ముర్యథాగతం॥ 26
విశ్వామిత్రోపిధర్మాత్మా। లబ్ధ్వా బ్రాహ్మణ్య ముత్తమం।
పూజయామాసబ్రహ్మర్షిం। వసిష్ఠంజపతాంవరం॥ 27
కృతకామోమహీంసర్వాం। చచారతపసిస్థితః।
ఏవంత్వనేన బ్రాహ్మణ్యం। ప్రాప్తంరామమహాత్మనా॥ 28

—;వీనికి దెలుఁగు తాత్పర్యమేమన;—

బ్రహ్మ మొదలగు దేవతలందఱును మహాత్ముఁడగువిశ్వామిత్రుని గడకువచ్చి మధురముగా "బ్రహ్మర్షీ నీకుస్వాగతము, నీ తపమునకు మేమెంతయుసంతోషించితిమి. ఈయుగ్ర తపము వలన నీకు బ్రాహ్మణ్యమును గలిగినది. నేనును దేవతలును నీకు దీర్ఘాయుష్యమును గూడ నొసంగెదము,

నీకు సుఖంబగు, నీవు మేలొందెదుగాత, నెమ్మదిని బొమ్ము
అనిరి. పితామహుఁడును దక్క దేవతలందఱును జెప్పినఁ
మాటవిని విశ్వామిత్రుఁడు ముదమునొంది యంజలికిని బ్రహ్మా
మంబాచరించి, బ్రాహ్మణ్యమునాకు గలిగెనేని, దీర్ఘాయు
వును నాకు దొరకొనెనేని, ఓం కారమును, వషట్కారమును
వేదములును దామైవచ్చినన్ను వరించుగాక', నేను వానిని
ఒకరికిఁ జెప్పుటకుఁగాని, యొకరిని యజింపఁ జేయునప్పుడువిని
యోగించుటకుఁగాని, యర్హుఁడను గావలయు; మఱొక్కటి
వినుఁడు. వసిష్ఠుఁడు సూర్యవంశ్యుల కనాది పురోహితుఁడై
యుండుటంబట్టి క్షత్రియులకు వలయు నాథర్వణ వేదముల
నెల్ల చక్కఁగా నెఱింగినవాఁడు; మఱియు బ్రాహ్మణులకు
వలయు వేదములందును దేరుడగనైనవాఁడు; బ్రహ్మకు
మానసపుత్రుండు. ఇట్టి మహిమగల యావసిష్ఠుండు నన్ను
బ్రహ్మర్షియనవలయు. నాకు ముఖ్యమగు కోర్కెయిదియే,
దీనినొడఁగూర్చితిరేని యిప్పుడు మీరు నాయెడఁ గృతకృత్యు
లై పోవచ్చును. మఱొక విధమున మీరు చరితార్థులు
గారు సుండీ' యనిరి. అంత బ్రహ్మర్షియగు వసిష్ఠుని
దేవతలు ప్రార్థింప నమ్మహర్షియుఁ బ్రసన్నుఁడై విశ్వామిత్రు
నితోఁ జెలిమిగావించి దేవతలు చెప్పి నట్లేయతఁడు కూడ
బ్రహ్మర్షియగునని. దేవతలును విశ్వామిత్రునిజూచి ,,నీవు
బ్రహ్మర్షివగుటకు సందేహమేమియులేదు. ఒక్క బ్రహ్మ
ర్షిత్వమేకాదు, దానివలన యాజనాధ్యాపనాదులగు
నన్నియధికారములు నీకుఁ గలుగు'నని చెప్పి తమ వచ్చిన

జారింబోయిరి. విశ్వామిత్రుఁడట్లుత్తమమగు బ్రాహ్మణత్వమునొంది యన్నిధర్మము లెఱింగినవాఁడుగాన బ్రహ్మర్షియగు వసిష్ఠుని బూజించి కృతార్థుఁడై తపము సలుపుచుఁ బుడమియంతయుఁదిరిగె. రామా! ఈమహాత్ముఁడీచందమున బ్రాహ్మణత్వముఁబడసె." దీనిననుసరించియే శ్రీ మురారి భట్టులు అనర్ఘరాఘవ నాటకములోని 1 అంకములోని 22 శ్లోకములో విశ్వామిత్రుల నిట్లు వర్ణించినట్లగపడును:— 'యః క్షత్రిదేహం పరితత్క్యటన్త్రైః, తపోమయైః బ్రాహ్మణముచ్చకార। పరోరజోభిః స్వకృతైరగాధైః సగాధిపుత్రా పిగృహాను పైతి॥' వ్యాసఋష్యశృంగాదులకు విప్రాదివర్ణములు బీజప్రభావముచేఁ గలిగెనని మనుస్మృతిలో నిట్లున్నది. 'విశిష్టం కుత్రచిద్బీజం' (9—34), ''యస్మాద్బీజప్రభావేణ తిర్యగ్జాఋషయోఽభవన్, పూజితాశ్చ ప్రశస్తాశ్చ తస్మాద్బీజం ప్రశస్యతే'' (10—72). గొప్ప వర్ణమును బడయుటకు తపోబీజము లెట్లు హేతువులో అట్లే నీచవర్ణమును బొందుటకు వినయాభావ సూచకములగు మాన, మద, క్రోధ, లోభ, హర్ష, దంభాదులు హేతువులని స్పష్టముగ మనువే సెలవిచ్చెను.

'వేనో వినష్టోఽవినయాన్నహుషశ్చైవ పార్థివః।
సుదాః పైజవనశ్చైవ సుముఖో నిమిరేవచ॥ (7—41)

మఱియు భర్తల గుణమహిమచేఁబతివ్రతలగు భార్యలు గూడ నుత్కృష్టగుణములు గలవారగుదురని (9—22, 23, 24) మనువు సెలవిచ్చిరి.

'యాదృగ్గుణేన భర్త్రా స్త్రీసంయుజ్యేత యథావిధి
తాదృగ్గుణా సా భవతి, సముద్రేణేవ నిమ్నగా ॥
అక్షమాలా వసిష్ఠేన సంయుక్తాధమయోనిజా।
శారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం ॥
ఏతాశ్చాన్యాశ్చలోకే స్మిన్నపకృష్ట ప్రసూతయః॥
ఉత్కర్షం యోషితః ప్రాప్తాః స్వైః స్వైర్భర్తృగుణైః శుభైః॥
'వసిష్ఠశ్చాండాలీముపయేమే' అను శ్రుతి యిందులకు ప్రమాణము. చండాలస్త్రీయగు— అక్షమాలయే అరుంధతీదేవి. ఆమె చేసిన భర్తృశుశ్రూషా మహిమవలనను, భర్తయగు వసిష్ఠమహర్షి తపఃప్రభావలనను, నామెకట్టి యతిశయము వాటిల్లెను. పెండ్లిలో వధూవరులకు నిప్పటికి నామె నాకాశమునఁ జూపుచుండుట మనకు విదితమేగదా ! అట్లే శార్ఙ్గపక్షిపిల్లయగు చటికను, మందపాలర్షి పెండ్లియాడుటచే నామెకుఁగూడఁ బ్రశస్త్యమబ్బెనని భారతాదిపర్వములోని 229 అధ్యాయములో నున్నది. ఇట్లే యితరస్త్రీలు నికృష్ట వర్ణములయందుదయించినను వారి భర్తల గుణాతిశయముచే వారుత్కర్షనుబొందిరని మనువభిప్రాయపడెను. పృషధ్రుండను క్షత్రియుండు గురుశాపముచే శూద్రత్వము నాజన్మమునందే పొందెనని భాగవతములో (9 స్కం 2 అ 8 శ్లో) నున్నది. క్షత్రియుఁడగు గర్గునకుశిని, అతనికి గార్గ్యుఁడుఁబుట్టినందున నావంశము బ్రహ్మవంశమయ్యెను. మహావీరునకు త్రతయ్యారుణి,కవి,పుష్కరారుణియు, నను ముగ్గురు కొడుకులు పుట్టి బ్రాహ్మణులైరి. అజమీఢుని ప్రియ

మేధాదులగు కొడుకులు బ్రాహ్మణులైరి. (9 స్కం 21అ. 19,20 శ్లో). ఇట్టిదృష్టాంతములితరస్కంధములలోఁగూడ గలవు. పతంజలితమయోగసూత్రము (2 అ 12 సూ) - „క్లేశమూలః కర్మాశయోదృష్టాదృష్ట జన్మవేదనీయః”-లో పుణ్యాపాప మిశ్రకర్మములకు మూలకారణమైనవి దుఃఖరూపములైన క్లేశములు, ఇట్టి వాసనారూపములైన కర్మములు ఈజన్మమందును జన్మాంతరమందును అనుభవింపఁదగినవిగానున్నవి, అని సెలవిచ్చిరి. దీనిపై వ్యాసటీకాసంగ్రహమేమనః-దుఃఖము హేతువుగాగల క్లేశములకుఁ గారణమైయుండు పుణ్యాపాపమిశ్రకర్మముల సంస్కారమును, వాని యొక్క ఫలమును,నీజన్మమందును జన్మాంతరమందును అనుభవింపఁదగినవిగా నున్నవి. వాసనారూపములైన యీపుణ్యాపాపమిశ్రకర్మముల ప్రాబల్య దౌర్బల్యానుగుణముగా పూర్వజన్మమందలివానినిఁ గూడ నీజన్మమందే యనుభవింపఁవలసినదిగా, నందికేశ్వరుఁడు బాల్యమందతి త్వరలో పుణ్యఫలము నొసంగు పశుపతినర్చించిన కర్మముచే నాజన్మమునందే దేవత్వమును,సంపూర్ణాయువును,దివ్యభోగములను, బొందెను. 2 విశ్వామిత్రుఁడు పుణ్యోత్కర్షచే క్షత్రియజాతిని విడిచి బ్రాహ్మణుండాయెను. 3 నహుషుఁడత్యంత పాతకములొనర్చినందున నాజన్మమందే సర్పజన్మమును బొందెను. 4 ఊర్వశి కుమారవనమునందు లతారూపము నొందెను. 5 సౌభరికర్మ వైచిత్ర్యంబున నాజన్మమందే యనేక శరీరములనుబొందెను.

విశ్వామిత్ర జాతశత్రు మరుదేవాపులు క్షత్రియులై యుండియుండి తుదకు బ్రాహ్మర్షులయినట్లు భారత శల్యపర్వములలో నున్నది. క్షత్రియుఁడగు వీతహవ్యుఁడు భృగ్వనుగ్రహముచే వారి యాశ్రమములో బ్రాహ్మణుఁడాయెను.

'వర్ణోత్కర్షమవాప్నోతి నరః పుణ్యేన కర్మణా' అని శాంతి పర్వము (291 - అ- 5 శ్లో) వర్ణారోహణమును వక్కాణించుచున్నది.

శ్లో॥ జ్ఞానవిజ్ఞాన సంపన్న స్సంస్కృతో వేదపారగః
విప్రో భవతి ధర్మాత్మా క్షత్రియ స్స్వేనకర్మణా।
ఏతైః కర్మఫలై ర్దేవి న్యూనజాతికులోద్భవః
శూద్రో ప్యాగమ సంపన్నో ద్విజో భవతిసంస్కృతః
బ్రాహ్మణో వాప్య సద్వృత్తస్సర్వసంకర భోజనః
బ్రాహ్మణ్యంతు సముత్సృజ్య శూద్రో భవతి తాదృశః।
కర్మభిః శుచిభి ర్దేవి శుద్ధాత్మా విజితేంద్రియః।
శూద్రోపి ద్విజవత్సేవ్య ఇతి బ్రహ్మానుశాసనం।
స్వభావం కర్మ చశుభం యత్ర శూద్రే ప్రతిష్ఠతి।
విశిష్టస్స ద్విజాతేర్వై విజ్ఞేయ ఇతి మే మతిః॥

భారతము అను 143 అ శ్లో 44-40 శ్లో.

ఈశ్లోకములలో శివుఁడు పార్వతికి వర్ణారోహణావరోహణములు వృత్తము వలనఁ గలుగునని చెప్పి యిట్లు నిగమించెను:—

"న యోనిర్నాఽపి సంస్కారో నశ్రుతం నచసంతతిః
కారణానిద్విజత్వస్యవృత్తమేవతుకారణమ్॥ 50 శ్లో.

జన్మముగాని సంస్కారముగాని విద్యగాని వంశము గాని ద్విజత్వమునకు హేతువుకాదు. వృత్తమొకటియే దానికిఁ గారణము. ధర్మరాజు గూడనిట్లే నహుషునకును యక్షునకును వనమందు నుత్తరమిచ్చెనని భారతవనపర్వమం దున్నది.

సత్యము, దానము, క్షమ, శీలము, అహింస, తపస్సు, దయ, యెవనియందున్నవో యతఁడే బ్రాహ్మణుఁడనియు లేనివాఁడు శూద్రుండనియు నిర్ణయింపవలయును గాని జాతిచేతనే వర్ణనిశ్చయముఁ జేయఁదగదు. కాన వృత్తమే బ్రాహ్మణాది నిర్ణయమునకు హేతువనుటకు స్మృతిభారతాదికములు ప్రమాణములు.

—o—

7 గుణకర్మజాతుల బలాబలములు

కాని "తపస్సు, శాస్త్రపాండిత్యము, జాతి". అని బ్రాహ్మణవర్ణమునకు మూఁడుహేతువులు కాన తపస్సు, శాస్త్రపాండిత్యము, లేనిచో "బ్రాహ్మణుఁడు జాతిచే మాత్రమగు" నని భగవంతులగు పతంజలి వ్యాకరణమహాభాష్యములో నిట్లుసెలవిచ్చిరి.

"తపశ్శ్రుతంచజాతి (యోని) శ్చేత్యేతద్బ్రాహ్మణకారకం॥"
'తపశ్శ్రుతాభ్యాంయోహీనోజాతి బ్రాహ్మణఏవసః॥'

ఈశ్లోకము శాంతానుశాసనములో నున్నది. ఇట్లే వ్యాసులు పరాశరులు సెలవిచ్చిరి. 'బ్రహ్మబీజ సముత్పన్నో మంత్రసంస్కార వర్జితః, జాతిమాత్రోపజీవీచ సభవేన్నామధారకః॥' ప-స్మృతి అ8-6 శ్లో. మాధవీయవ్యాఖ్య. ఇట్లు విష్ణుభాగవత(7 స్కం 11 అధ్యాయాంతమందు)నారదులు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మముల నుపదేశించి యిట్లు నిగమించిరి. "యస్యయల్లక్షణం ప్రోక్తం పుంసోవర్ణాభిసూచకం। యదన్యత్రాపి దృశ్యేత తత్తేనైవ వినిర్దిశేత్॥" (భా7-11-34)అనఁగా వర్ణంబునకేలక్షణంబు సెప్పఁబడియె నయ్యది యితరులలోఁ గన్పట్టునేని దాని నతని తద్వర్ణయోగ్యునిగా నిర్దేశింపఁదగు. దానికి శ్రీధరాచార్యులిట్లు టీక వ్రాసిరి. 'శమాదిభిరేవ బ్రాహ్మణాది వ్యవహారోముఖ్యః నజాతిమాత్రాదిత్యాహ.'— యస్యేతి— యదితి— అన్యత్ర వర్ణాంతరేపి దృశ్యేత తద్వర్ణాంతరం తేనైవ లక్షణనిమిత్తేనైవ వర్ణేన వినిర్దిశేత్ నజాతి నిమిత్తేనేత్యర్థః' అనఁగా ముఖ్యముగా గుణకర్మములచేత నే వర్ణవ్యవస్థను జేయవలయునుగాని జాతిమాత్రముచేతఁ జేయఁదగదు అని శ్రీధరాచార్యులా శ్లోకమున కర్థము వ్రాసిరి. అట్లే శంకరాచార్యులు, అపశూద్రాధికరణ భాష్యరత్న ప్రభలలో విదుర ధర్మవ్యాధులు సంకరజాతులైనను సిద్ధులుగాన వారికి వర్ణాశ్రమధర్మనియమములు వర్తింపవని నిర్ణయించిరి. మహారాష్ట్రోత్తర హిందూస్థానములలోనున్న బ్రాహ్మణేతరులగు భక్తులును దక్షిణదేశమున నుండిన శైవవైష్ణవా[illegible]లగు

నికృష్టజాతి భ్రష్టులును, అతివర్ణులనియు, అత్యాశ్రము లనియు, నిర్ణయింపనగు. 'అత్యుత్కటైః మహాపుణ్య పాపైస్సంభవత్ ప్రారబ్ధం కర్మవిచ్ఛిద్యతే తత్ తత్ఫలం బుధాః॥' అత్యుత్కట పుణ్యపాపములొక జన్మములోనే ననుభవించినచో ప్రారబ్ధకర్మఫలమునుగూడ నవి యతిక్రమించి మహాపుణ్యపాపముల ఫలమాజన్మములోనే యనుభవమునకు వచ్చునని పరాశరులు తమ యుపపురాణములో సెలవిచ్చినట్లు మాధవాచార్యులు పరాశర స్మృతివ్యాఖ్యలో వ్రాసిరి. స్కాందపురాణమం దీశ్వరనామముచే వ్యాఘ్రపుత్రుడు గణేశత్వమును బొందినట్లును, మహాభారతములో నహుషునకింద్రత్వము సర్పత్వము నొకజన్మములోనే కలిగినటులు చెప్పబడియున్నది. ఇత్యాది ప్రమాణ దృష్టాంతములన్నిటివలనను బ్రాహ్మణాదివర్ణములకు జాతికి ముఖ్యకారణములు గుణకర్మములనియు, నత్యంత పుణ్యపాప సంపాదనముచే సిద్ధోచ్చవర్ణముల కొకజన్మమందే యారోహావరోహణములు విశ్వామిత్ర నాభాగ నహుషాదులవలె నగుననియు దేలును.

8 వర్ణాశ్రమ ధర్మములు

20 వర్ణాశ్రమధర్మములు రెండుతెఱంగులు: — సాధారణములు, అసాధారణములు, అని మన్వాదిస్మృతి పురాణేతిహాసములలో వానివివరము లున్నవి. ధర్మార్థకామములగు మూడు పురుషార్థములను మాత్రముద్దేశించి చేయు

బడినచో లౌకికాలౌకిక కర్మములు ప్రవృత్తిరూపములగు, కాని అహంకార మమకారములు లేకయు నాకర్మములఫలమును గోరకయు నాఫలము భగవదర్పణ పురస్సరముగా గాని లోకసంగ్రహార్థముగాని శ్రద్ధాభక్తులతోఁ జేసినచో నాకర్మములే సత్త్వశుద్ధిని గలుగజేసి తద్ద్వారా మోక్షోపకారకములగుననియు, శాస్త్రకారుల దృఢాశయము. దీనినే పలుమారును బహుప్రకారముల భగవంతుఁడు, ఉద్ధవార్జున కుచేల నారదాదులకును నొక్కి యుపదేశించుటచే దీనిని హరిమతమనెదరు. మనముచేయు పనికి కర్మమని పేరు శ్రుతి స్మృత్యాదులలో నేవర్ణము వారే యాశ్రమములోనే యే కర్మములను జేయఁగుననియు, సర్వవర్ణములవారే కర్మమును జేయవలయుననియు, నిర్ణయింపఁబడినదానికి ధర్మమనిపేరు. కాన జగత్తులోని ప్రజలనుకలిపి రక్షించును గాన ధర్మమని పేరు గలిగినట్లు మహాభారతములోఁ గలదు. (ధారణాద్ధర్మమిత్యాహుర్ధర్మో ధారయతి ప్రజాః (భా. కర్ణ ప. 69 అ 57 శ్లో.) కాని కర్మధర్మశబ్దములు శాస్త్రములందు పర్యాయపదములుగ వాడఁబడుచున్నవి. స్వాభిప్రాయకృతమగు కర్మము మాత్రము కేవల క్రియాకర్మముగాని ధర్మమనిపించుకొననియు, స్మృతిజ్ఞానముచేఁ జేయు కర్మమే యనంతఫలకారియనియు, కూడ వృద్ధులీతీరున సెలవిచ్చిరి. (స్వాభిప్రాయకృతం కర్మక్రియా కర్మైవ కేవలం స్మృతిజ్ఞానాదానుష్ఠానమనంత ఫలదాయినః' కార్యాకార్యములందు శాస్త్రమునరసి ధర్మమాచరింపవలయుననికూడ భగవద్గీతాది ప్రమాణములు చెప్పుచున్నవి.

మఱియు, తైత్తిరీయ శిక్షావల్ల్యంతమందును భ॥గీ॥అ3శ్లో20 లోను శ్రేష్ఠులయాచరణమే లోకమునకుఁ బ్రమాణమని కూడఁ జెప్పఁబడినది.

9 వర సాధారణ ధర్మములు.

21 నరమాత్రులందఱు హిందువులవలె వర్ణాశ్రమ ధర్మములున్నను, బౌద్ధాదులవలె లేకున్నను, నాచరింపఁదగిన ధర్మములను సాధారణ ధర్మము లనిమెదరు. సత్యము (యథార్థభాషణముగాని సమదర్శనముగాని), దయ (పరుల దుఃఖములను పోఁగొట్టవలెననెడి కోరిక), తపము (కాయాది శోషణము), శౌచము (స్నానాదికములచేఁ గల్గు దేహాది శుద్ధి,) తితిక్ష (శీతోష్ణాది సహనము,) మనస్సంయమమను శమము, యుక్తాయుక్త వివేకము, బాహ్యేంద్రియ జయమను దమము, అహింస (అన్నివిధముల నితరులకుఁ బీడఁ జేయ కుండుట), బ్రహ్మచర్యము (పరస్త్రీవర్జనము, నిషిద్ధదేశ కాలములయందు స్వస్త్రీవర్జనమును), దానము, స్వాధ్యాయము (యథోచిత విద్యామంత్ర జపాదికము), ఆర్జవము (మనస్సునఁ గౌటిల్యము లేకుండుట,) సంతోషము (తన కర్మము వలన లభించినదానితోఁదృప్తినొందుట), సర్వులను సమముగాఁ జూచు మహాత్ముల సేవ, ప్రవృత్తి రూపములగు నన్ని కర్మములను మెల్లఁగా వదలుట, నరుఁడు సేయుకొన్ని ర్యముల వలనఁ బ్రయోజనము పుట్టకుండుట అరయుట, నము (వృథాప్రలాపము లేకుండుట), దేహాది వ్యతిరిక్తుఁ

డాత్ముఁడనియనుసంధించుట, అతిథిభృత్యాది భూతములకుఁ దగినట్లన్న వస్త్రములిచ్చుట, పశ్వాది భూతములయెడ, విశేషించి మనుష్యులయెడ, నాత్మత్వ దేవత్వబుద్ధి, మహాత్ముల యొక్కయు రక్షించువారియొక్కయు, గుణకర్మములనువినుటయుఁ గీర్తించుటయు,హరిస్వరూపగుణ విభూతులను స్మరించుటయుఁ బూజించుటయు, వారికిన మస్కరించుటయు, దాసునివలెభగవంతునియందు సకలకర్మ సమర్పణమను దాస్యము, హరియందు విశ్వాసాధిక్యమగు సఖ్యంబును, తన్ను దనవారిని హరిసంబంధులని భావించి, హరికి వారి నర్పించుటయు, తను నాత్మ సమర్పణమును హరిభక్తి ప్రకారంబులు తొమ్మిదియుం గూడముప్పది లక్షణంబులఁ దనరు సర్వాత్మతోషణంబైన యుత్తమధర్మంబు సర్వవర్ణ సాధారణంబు. (భా॰స్క.7-11అ.8 మొదలు12 శ్లోకములు)

10 అసాధారణ (విశిష్ట) ధర్మములు

22. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్ర సంకరవర్ణములలో నాయా వర్ణములకు నాయా యాశ్రమములకుఁ బ్రత్యేకముగా నుండు ధర్మము లసాధారణము లనఁబడు. అవి మూఁడు తెఱంగులు, వర్ణధర్మములు, ఆశ్రమధర్మములు, వర్ణాశ్రమ ధర్మములు. ‘‘మంత్ర పూర్వకంబుగ గర్భాదానాది సంస్కారములఁ బడసిన బ్రాహ్మణక్షత్రియ వైశ్యులు ద్విజులనఁబడుదురు. అధ్యయనము (వేదము నర్థముతోఁ జదువుట)యజనము(యజ్ఞాదికర్మములనుజేయుట),

దానము (ధనాదికము తగినవారికిచ్చుట,) అనునవియు శ్రౌతస్మార్తోచిత కర్మంబులును, జన్మకర్మశుద్ధులైన ద్విజులకు విహితంబులును, అందు బ్రాహ్మణులకు నధ్యాపనము (వేదము నితరులకుఁ జెప్పుట), యాజనము (యజ్ఞాదికర్మములనుజేయించుట) ప్రతిగ్రహము (దానమును దీసికొనుట), జీవనాధారములగు వృత్తులు. రాజులకుఁ బ్రజాపాలనంబు విప్రేతరులవలనఁ బన్నులు మొదలగువానిఁ గొనుటయు నాపత్సమయంబున యాజనాధ్యాపనంబులును, వృత్తియగు. కాని ప్రతిగ్రహం బెన్నఁడును దగదు. కృషివాణిజ్యకుసీద గోరక్షణములు వైశ్యులకు వృత్తులు, శూద్రులకు ద్విజసేవ, ధర్మమును వృత్తులు. వీనిలోఁ గృష్యాదిజీవిక, అయాచిత ధనగ్రహణము, నిత్యధాన్యయాచన శిలోంఛవృత్తి (క్రిందఁ బడిన గింజల నేరుకొనుట) యను నాలుగు బ్రాహ్మణులకు వృత్తులు. కలిలోఁగృష్యాదులు బ్రాహ్మణులకు వృత్తులు, అని పరాశరు లంగీకరించిరి. వాణిజ్యము, నీచసేవ (శ్వవృత్తి, అత్యంతనింద్యంబైన నీచసేవ) బ్రాహ్మణ క్షత్రియులకు నిత్యవర్జనీయంబులు. ఇంద్రియ మనోనిగ్రహము, తపము శౌచము, సంతోషము, పరాపరాధసహనము, ఆర్జవము, జ్ఞానము, దయ, విష్ణుపరత్వము, సత్యము, అనునవి బ్రాహ్మణలక్షణములు. యుద్ధోత్సాహము, ప్రభావము, ధైర్యము, ప్రాగల్భ్యము, దానము, ఆత్మజయము, క్షమ, బ్రాహ్మణ్యత, ప్రసాదరక్షణమనునవి, క్షత్రియలక్షణంబులు. దేవగురార్య గోభక్తి త్రివర్గ పరితోషణమాస్తికత్వము, నిత్యోద్యమము,

నైపుణ్యము అనునవి వైశ్యలక్షణంబులు. వినయము, శౌ
చము, నిష్కపటమగు స్వామిసేవ, నమస్కార మంత్రహీన
పంచయజ్ఞాచరణము, చౌర్యవర్జనము, గోవిప్రరక్షణము,
అను నవి శూద్రలక్షణములు. పతిశుశ్రూష, తదనుకూ
లత్వము, తద్బాంధవానువర్తనము, తద్వ్రతధారణ నిత్యత్వ
మను నవి పతివ్రతాలక్షణములు. ఇల్లుఅలికి, ముగ్గుపెట్టి,
ఓరుగుదీర్చి, యలంకరించి, గృహోపకరణంబులను నిర్మల
ములుగావించి, తాను నలుగుపెట్టుకొని, జలక మాడికొని,
కట్టి, తొడిగి, పూసి, కైసేసికొని యలభ్యంబుల కాసింపక,
లభించినమాత్రమునకు సంతసించుచు, నాలస్యంబును,
ప్రమాదంబును, బరిహరించి, ధర్మమెఱింగి, ప్రియసత్యం
బులనుడువుచు, శుచియై, స్నేహము, వినయము, శాంతి
యుం బెంపార నానా కామంబులతోఁ బతితుఁడుకాని పతిని
పతివ్రతతత్పరతో నుపసర్పించుటధర్మంబు. శ్రీదేవి హరినట్లో
అట్లు హరిభావమునఁ పతినిగొల్చునతి హరితోడి శ్రీవిధ
మునం బుణ్యలోకమునఁ బతితో సుఖించు. అంత్యజు
లయిన రజకచర్మకారకనటబురుడ కైవర్తభిల్లులకును, సం
త్యావసాయులయిన చండాలపుల్కస మాతంగాదులు ము
న్నగు సంకరజాతులకుఁ జోరత్వము, హింసాదిపాపవృత్తియుఁ
దక్కఁకులాగత కృత్యంబులు వృత్తియగు. వేదదర్శులు
ప్రతియుగమున వారి వారి స్వభావమున కనుగుణమ్ముగ
విధించినధర్మమయ్యయి వారికీలోకంబునను నాలోకంబునను
సుఖము నాపాదించు. స్వభావముచేఁ దిరిగితిరిగి స్వధర్మంబు

నాచరించువాఁడు మెల్లమెల్లన స్వభావజనితకర్మంబును బరిహరించి క్రమమున నైర్గుణ్యంబుఁగాంచు. ఎట్లుప్తమను బీజములు చల్లుచునేయుండినఁ గాలక్రమంబున నాక్షేత్రంబు నిర్వీర్యంబై ప్రరోహయోగ్యంబుగాక బీజములకే చేటుఁగావించువిధమునఁ గర్మములనే మీఁదుమిక్కిలి యనుష్ఠించుచుం గామములనే సేవించుచుండినం గ్రమంబునఁ గామాసక్తి వీడు. కామములును మొలువవు, మఱియును నాకామములును నశించు. ఘృతము మితముగఁ బోసిన యగ్నిప్రజ్వరిల్లునుగాని యమితముగాఁబోసిన చల్లారునుగదా! ఏతస్థలంబున కేలక్షణంబు చెప్పఁబడియె నయ్యది యితరునిలోఁ గన్పట్టునేని దాన నతని తద్వర్ణయోగ్యుంగా నిర్ణయింపఁదగు. (భాగ 7 స్కం 11 అ 14 మొదలు 35 శ్లో॥ వఱకు). (ఆంధ్రవచన భాగవతము సప్తమస్కంధములోని 206, 207 పుటలనుజూడుఁడు) ఈ వర్ణధర్మసంగ్రహమునుబట్టి మనమఱయఁదగిన యంశమేమనః— ప్రతియుగమునను ధర్మములు మారుననియు, ధర్మాచరణముయొక్క ముఖ్యోద్దేశము కామ్యకర్మమును వదలి నిష్కామకర్మమునాచరించి భగవదర్పణముగాని లోకోపకారముగాని చేసినఁగాని సత్వశుద్ధి గలుగదనియు, తద్వారా ముక్తియలవడుననియుఁ దేలును.

ఇందులకుఁ బ్రమాణము:—

నేహ యత్కర్మ ధర్మాయ న విరాగాయ కల్పతే।
న తీర్థపదసేవాయై జీవన్నపి మృతోహి సః॥

(భాగ 3 స్కం 23 అ 56 శ్లో)

స్వభావజనితమైన కర్మమునను బనులు శాస్త్రవిహితమగు కర్మము నాచరింపవలయును. శాస్త్రోక్తములగు కామ్యకర్మములను వదలి నిత్యనైమిత్తిక కర్మములను, లౌకికకర్మములను, నహంకార మమకార ఫలాభిసంధులు లేక, యనుష్ఠింపవలయును. అట్లైనంగాని తీవ్రవైరాగ్యముదయింపదు. అట్టి విరాగముతో సర్వకర్మములు భగవదర్పణముగనంగాని లోకసేవగనంగాని చేయనిచె సత్వశుద్ధిగలుగ నేరదు. చిత్తమలముపోయి శుద్ధసత్వము ప్రకాశించిననంగాని జ్ఞానముదయింపదు. అది ప్రజ్వరిల్లిననంగాని ముక్తియలవడదు. ఈన్యాయమే యాశ్రమ ధర్మములకు ననువర్తించును.

11 ఆశ్రమ ధర్మములు

23 బ్రాహ్మణాదులలో నాలుగాశ్రమములు:— బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమము, వానప్రస్థము, సన్యాసము. ఉపనయనమైన పిదప నియమము ననుసరించిగురువునొద్ద వేదమును, తదంగములను, చదువుచుండుట బ్రహ్మచారిధర్మము. జీవితకాలమంతయు నట్లున్నయెడల వానిని నైష్ఠిక బ్రహ్మచారి యందురు. కొంతకాల మట్లుండి తర్వాతగృహస్థాశ్రమమును స్వీకరించువానిని ఉపకుర్వాణుండందురు. సాంగవేదాధ్యయనమును బూర్తిచేసి, పెండ్లిచేసికొని, స్వధర్మాచరణమునుజేయువాండు గృహస్థుండు. పుత్రోత్పత్త్యనంతరము వనవాసమునుజేయుచు, ఫలాదులను భ

క్షించుచు, భగవదారాధనముఁ జేయువాఁడు వానప్రస్థుఁడు. భా ర్యాదికమగు సర్వసంసారమును ద్యజించి తలగొరిగించుకొని కావిరంగుగలను గోచిని పెట్టుకొని దండమును కమండల మునుధరించి, జనులు లేని చోట్లలను, తీర్థములందునువసించి, గ్రామములలో భిక్షమెత్తి, భగవదారాధనమును మాత్రము చేయువాఁడు సన్యాసి. క్షత్రియ వైశ్యులకు మొదటి మూఁడాశ్రమములును, శూద్రునకు గృహస్థాశ్రమము మా త్రమును, విధింపఁబడినవని కొందఱిమతము. ఈశ్వరారా ధనము సర్వవర్ణాశ్రమములకు సాధారణధర్మము. శ్రీశంకరా చార్యులు క్షత్రియ వైశ్యులకు సన్యాసాశ్రమము కొన్ని శ్రుతులలోని లింగప్రమాణము ననుసరించి లేదన్నను, వా రి శిష్యులగు శ్రీసురేశ్వరాచార్యులు బృహదారణ్య వార్తి కములో న్యాయ రహితమగు లింగము ప్రమాణముకాదని యు, నితర శ్రుతులు కంఠోక్తిగ క్షత్రియ వైశ్యులకు సన్న్యాసము కలదని చెప్పుటచేతను, వారికి గూడ సన్న్యాస మున్నదని వ్రాసిరి. దానికి శ్రీఆనందగిరులు మహాభారత వాక్యమును బ్రమాణముగా నుదాహరించిరి. కొందఱు స్మృతికర్తలట్లె తలంచిరి. భాగవతములోఁగొందఱు క్షత్రి యులు సన్న్యాసమును స్వీకరించినట్లున్నది. బుద్ధగయయం దున్న ఆనందగిరి మఠములోని మఠాధిపతియగు సన్న్యాసి శూద్రాశ్రమమందు క్షత్రియుఁడని నాతో 1894 సంవత్స రమునఁ దెలిపియుండెను. శూద్రులలో బైరాగులు పండా రులు అను సన్న్యాసులు గలరు. వారాగమప్రమాణికులు

గాని, శ్రుతిస్మృతుల ననుసరించినవారు కారు. సిక్కుల సాంప్రదాయము శైవదీక్షలో నగుజ్ఞాని ననుసరించినది,

12 ఆశ్రమావాంతర భేదములు

24 బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ సన్న్యాసా శ్రమములలోఁ బ్రత్యేక మొక్కొక్కదానిలో నాలుగు భేదములుగానుండి 16 భేదములు గలవని మహాభారతములోను, కాత్యాయనస్మృతిలోను, నున్నది. బ్రహ్మచారులుగాయత్రి, బ్రహ్మ, ప్రాజాపత్య, (బృహన్) నైష్ఠికులని, నాలుగు తెఱంగులు. 1 ఉపనయనానంతరము క్షారలవణముల వర్జించి మూఁడు రాత్రు లన్నముఁదిని గాయత్రి నుపాసించిన బ్రహ్మచారి గాయత్రుఁడు. వాఁడు 48 ఏండ్లు వేదమును జదువుచు బ్రహ్మచర్యము జరుపవలయును. 2. 12 లేక 10 సార్లుగాని యర్థముతోఁ గూడవచ్చువఱకుఁ గాని వేదముచదువువాఁడు బ్రాహ్మఁడు. 3తన భార్యలో ఋతుకాల మందు మాత్రమే సంగముచేయుచు నితరుల భార్యల నెన్నఁడును చూడకుండువాఁడుప్రాజాపత్యుఁడు, 4 చనిపోవువఱకు గురువులను వదలక వారియొద్దనే యుండువాఁడు నైష్ఠికుఁడు, లేక బ్రహ్మనైష్ఠికుఁడు. గృహస్థులు వార్తాక, శాలీనవృత్తి, యాయవర, ఘోరసన్న్యాసికులని నాలుగు తెఱంగులు. 1. వ్యవసాయము గోరక్షణము వర్తకము భూతములకు హింసలేకుండ నాచరింపుచు నూరేండ్లు కర్మములను జేయుచు

నాత్మను బ్రార్థించువాఁడు వార్తాకవృత్తుఁడు 2. కర్మము
లనుజేయుచు నితరులకుఁ జేయింపకయు వేదమును జదువుచు
నితరులకు వేదముఁ జెప్పకయు నితరులను దానముఁజేయుచు
దాను దానముఁ బట్టకయు నూరేండ్లు కర్మములను జేయుచు
నాత్మను బ్రార్థించువాఁడు శాలీనవృత్తుఁడు. 3 కర్మములఁ
జేయుచు వేదములను జదువుచు నితరులకుఁజెప్పుచు దాన
మిచ్చుచుఁ బుచ్చుకొనుచునుండి నూరేండ్లు కర్మములఁజేయు
చునాత్మను బ్రార్థించువాఁడు యాయావరుఁడు. 4. తనకుఁ
గావలసిన నీళ్లను తానే తోడుకొని, నియత కర్మములను
నిర్వర్తించుకొనుచు, ప్రతిదినమును దన ధాన్యము తానే
బాగుచేసికొనుచు, ఉంఛవృత్తి నాచరించుచు నూరేండ్లు కర్మ
ములను జేయుచు నాత్మను బ్రార్థించువాఁడు ఘోర
సన్యాసికుఁడు. వానప్రస్థులు, వైఖానస, ఔదుంబర,
వాలఖిల్య, ఫేనపులని నాలుగు తెఱంగులు:— 1 మనుష్యు
లచే నాటఁబడని యోషధులవలనఁ బుట్టిన దుంపలను,
వృక్షముల వలనఁ బుట్టినఁ ఫలములను, ఊరిబయలున
వండి పంచమహా యజ్ఞములను నిత్యకర్మలను జేయుచు
నాత్మను బ్రార్థించువాఁడు వైఖానసుఁడు. 2. రేగులు
నీవారములు మున్నగు గింజలను వండి, పంచమహా
యజ్ఞములను జేయుచు, నాత్మను బ్రార్థించువాఁడు, ఔదుం
బరుఁడు. 3 జడలను ధరించి నారచీరెలను, తోళ్ళచెరళ్ళను
కట్టుకొని, కార్తికపూర్ణిమనాఁ డదివఱకు సేకరించిన ధాన్య
మును వదలి తిరిగి క్రొత్తదాని నార్జించి మిగిలిన యెనిమిదినెల

లకు నుంచుకొని పంచమహాయజ్ఞములను జేయుచు, నాత్మను బ్రార్థించువాఁడు వాలఖిల్యుఁడు 4 వాడిన యాకులను బండ్లను దిని యొక్కఁడనై నుండువాఁడు ఫేనపుఁడు. సన్న్యాసులు, కుటీచక, బహూదక, హంస, పరమహంసలని, నాలుగు తెఱంగులు:— 1 తన కొడుకుల యిండ్లలో భిక్షమెత్తుచు, నాత్మను బ్రార్థించువాఁడు కుటీచకుఁడు. 2 త్రిదండమును కమండలమును, పవిత్రములగు పాదుకలను దర్భాసనాదులను శిఖా యజ్ఞోపవీతములను కాషాయములను ధరించి సాధువులగు బ్రాహ్మణుల గృహములందు భిక్షనుజేయుచు నాత్మను బ్రార్థించువాఁడు బహూదకుఁడు. 3 ఒక్క దండమును మాత్రమే పట్టుకొని శిఖా యజ్ఞోపవీతములను ధరించి కమండలువునుజేతిలో తీసికొని ఒక్కొక్కరాత్రి నొక్కొక్క యూరని వసించుచు, పుణ్యక్షేత్రములయం దెనిమిది గాని యిదుగాని దినములుండుచు, నొక రాత్రిగాని రెండు రాత్రులుగాని కృచ్ఛ్రచాంద్రాయణాది ప్రాయశ్చిత్తములను జేయుచు, నాత్మను బ్రార్థించువాఁడు హంస. 4 ఒకదండమును బొంతను గోచిని ధరించి యాశ్రమ చిహ్నములను కనఁబఱచుచు (బిచ్చివాఁడు కాకున్నను పిచ్చివానివలె నుండుచు త్రిదండ కమలమును, ఉట్టిని, తన కాలిసీటిచేఁ బవిత్రములగు పాదుకలను, దర్భాద్యాసనములను శిఖా యజ్ఞోపవీతములను వదలి పాడు కొంపలలోను, గుళ్లలోను బసచేయుచు ధర్మాధర్మములను గాని సత్యాసత్యములను గాని లక్ష్యపెట్టక సర్వవిధముల శీతోష్ణ సుఖదుఃఖాదులను సహిం

చుచు, మంటిబెడ్డ, ఱాయి, బంగారు, లోనగు వానియందు సమత్వబుద్ధిగలిగి లోకములో నున్న బ్రాహ్మణాది నాలుగు వర్ణములలో భిక్షఁజేయుచు నాత్మకు యోగక్షేమసంపాదనముఁ జేయువాఁడు పరమహంస. బ్రహ్మపురాణాదులలో వానప్రస్థ సన్న్యాసములను కలియుగంబున వర్జింపఁదగునని చెప్పినను స్మృతికంటె శ్రుతియెక్కువ ప్రమాణముగలదని యెంచి శంకర రామానుజ మధ్వాచార్యాదులు సన్న్యాసము నంగీకరించిరి. ఇప్పటికిని పరమహంసలగు నద్వైతులు, ద్వైతులును, శిఖా యజ్ఞోపవీతములు గల కుటీచక బహూదకులగు విశిష్టాద్వైతులు,నునున్నారు. వానప్రస్థులు మాత్రమరుదు.

13 వరాశ్రమ ధర్మవిశేషములు

25 బ్రాహ్మణ వర్ణములోఁ బుట్టి గృహస్థాశ్రమమునం దున్నవాఁడు మాత్రమే బృహస్పతి సవమగు కర్మముఁజేయనగుఁగాని క్షత్రియ గృహస్థుఁడుగాని వైశ్యగృహస్థుఁడుగాని చేయఁగూడదు. అట్లే క్షత్రియగృహస్థునకే రాజసూయ యాగము విహితముగాని లాతి యిరువురకుఁగాదు. అట్లే వైశ్యస్తోమమను క్రతువును వైశ్యగృహస్థుఁడు మాత్రమే చేయనగుఁగాని యితరులు చేయరాదు. ఇట్లే ఉపనయనాది సంస్కారములలోఁ గూడ ద్విజత్రయములోఁగూడ భిన్నధర్మములుగలవు. వేదశాఖ లనేకములుండుటచే నాయాశాఖాధ్యేతలగు వారికి భిన్న భిన్న ధర్మములుగలవు.

14 వర్ణాశ్రమ ధర్మ సూక్ష్మములు

26 పూర్వయుగములలోఁ గొందఱు పెద్దలాచరించిన ధర్మములు మన్వాది ధర్మశాస్త్రముల నతిక్రమించుచున్నవి. క్షత్త్రియులగు శ్రీరామచంద్రులు నీచజాతియగు శబరియొక్క యాతిథ్యము నంగీకరించుటయు, శ్రీ బలరామ కృష్ణులు క్షత్త్రియులైనను వైశ్యుఁడగు నందునింట 10, 11 ఏండ్లు పెరుగుటయు, విదురాదుల యింటఁగుడుచుట క్షత్రియులు బ్రాహ్మణుల కన్నాదులను వడ్డించుటయు, లోనుగాగల దృష్టాంతములు స్మృతిపురాణేతిహాసములలో మెండుగాఁగలవు. పూర్వయుగములలో బ్రాహ్మణులు క్షత్త్రియులు కలిసి తిన్నట్లును, బ్రాహ్మణులుగూడ గోఛాగాదిభక్షకులయినట్లును నున్నది. ద్వాపరకలిసంధిలో నుదయించిన కృపద్రోణాశ్వత్థామాచార్యులు బ్రాహ్మణవర్ణులయినను నాయుధీయకమే (అస్త్రశస్త్రవిద్య) వారి వృత్తియైనందులకు భారతము ప్రమాణము. అదివారికి నాపద్ధర్మము గాదు. ద్రోణాచార్యులకు ద్రుపదరాజు రాజ్యమగు పాంచాలములోని సగము వారి శిష్యోత్తముఁడగు నర్జునుఁడు గురుదక్షిణగా నీయగ నాచార్యులు దానిని బాలింపలేదా! కురుపాండవులకు గురువులు, బ్రాహ్మణులునగు ద్రోణకృపాశ్వత్థామాచార్యులు తమ ధర్మము కానిదియు బరధర్మము, నధర్మయుక్తమునగు, యుద్ధమును గావింపలేదా! అదిధర్మమా? ధర్మాభాసమా! అశ్వత్థామ రాత్రి నిద్రించుచున్న పాండవసేనను జంపుటయు,

నపాండవమును గానింప శస్త్రమును బ్రయోగించుటయు, ధర్మమా? అధర్మమా! ఇట్టి ధర్మాభాసములు భారతాదులలోఁ జాల పొడకట్టును. ద్వాపరాంతములలో మత్స్యగంధియందు శ్రీపరాశరులకు శ్రీవేదవ్యాసులుదయించినను బీజప్రభావముచే శ్రీఋష్యశృంగునివలె విప్రుఁగనే పరిగణింపఁబడెను. క్షత్రియులగు పాండవులు దేవబీజోత్పన్నులయినను దల్లిదియగు క్షత్రియకులమువారుగా నెన్నఁబడిరి. తపోబలాదులచే విశ్వామిత్ర మరుదేవాపి లోనగు క్షత్రియులొక జన్మమందే రాజర్షులుగను, బ్రహ్మర్షులుగను గణనముఁ జేయఁబడిరి. నహుషునకొక జన్మము లోననే యుత్కృష్టాపకర్ష జంతుత్వములభించెను. నాభాగపుత్రులు జన్మముచే క్షత్రియులయినను వృత్తిచే వైశ్యులయినట్లు భాగవతములో నున్నది. కసాయివృత్తి నాచరించు ధర్మవ్యాధుఁడు బ్రాహ్మణున కధ్యాత్మ గురువైనట్లు వనపర్వములో వివరింపఁబడినది. ఇట్టి ధర్మసూక్ష్మము లనేకములు మన ప్రాచీన మత గ్రంథములందుఁ గలవు. మఱియు శల్యకర్ణ సంవాదము వలనను మద్రాంగాది దేశములలో వివాహనియమాదులులేవనియు, దరుచుగ నాదేశస్థులు స్త్రీసంగులు, పానాసక్తులనియు, మ్లేచ్ఛాచారపరులనియు, స్పష్టపడగలదు. ధనుశ్శాస్త్రపరీక్షలో (ఆదిపర్వము 136_137 అ) కృపాచార్యుఁడు కర్ణుని వర్ణమడుగ దుర్యోధనుఁడు రాజులకుసత్కులీనము, శూరత్వము, సేనలను నడుపుట,యునను మూఁడు కారణములని చెప్పెను. కర్ణుఁడు బదులుచెప్పక దలవంచఁగ దుర్యో

ధనుఁడు కర్ణున కంగరాజ్యాభిషేకముఁ జేసి యతనిని రాజును జేసెను. అంత భీమసేనుఁడు కర్ణుఁడు సూతపుత్రుఁడనియు, యుద్ధముఁ జేయుటకును, రాజ్యముఁ జేయుటకును నతఁడు దగడనియు, నతనిధర్మము సారథ్యమనియు, నధిక్షేపింపఁ గర్ణుఁడు నిర్విణ్ణుఁడై యూరకుండెను. అందులకు దుర్యోధనుఁడిట్లుత్తరమునిచ్చెను. 'నదీమూలమువలె రాజులచరిత్రము గుప్తము, జగత్తును మింగు బడబాగ్ని జలమునఁబుట్టును. దానవునిజంపువిల్లు మర్త్యుఁడగు దధీచియొక్క వెన్నెముక వలనఁ జేయఁబడినది. సర్వదేవతల శక్తిఁగలిగిన కుమారస్వామి యుత్పత్తి తెలియదు. కొందఱగ్నికిఁబుట్టెననియు, కొందఱు కృత్తికనియు, కొందఱు రుద్రదేవునికనియుఁ, గొందఱు గంగాదేవికనియుఁ బల్కుదురు. క్షత్రియులలోఁ బుట్టినవారు బ్రాహ్మణులయినట్లు విస్తారము. విశ్వామిత్రులగు జాతిక్షత్రియులు బ్రాహ్మణ్యముఁబొందిరి. కురువులకు గురువులగు ద్రోణాచార్యులు మానికెలోఁబుట్టిరి. కృపాచార్యులు గడ్డిదుబ్బులోఁబుట్టెను. మీ (పాండవుల) జన్మకారణము నాకుఁదెలియును. అస్త్రశస్త్రకౌశలముచే గర్ణుఁడంగదేశమునకేగాదు జగత్తునకంతయు నధిపతిగా నుండనోపు'. కావుననే నహుషునకు ధర్మరాజు మనుష్యులలో వర్ణసూచకములగు గుణకర్మములులోపించినవనియు, బ్రాహ్మణగుణము లితరవర్ణముల యందును, లాతివర్ణ గుణములు విప్రులలోను నగుపడుచున్నవనియు, వర్ణసంకరము కనుపించుచున్నదనియు, వృత్తము అన ప్రవర్తనములేనిచో సర్వులు

శూద్రప్రాప్రియు లనియుఁ దెలియవలయునని చెప్పెను. (భా. వనపర్వము 180 అ.)

15 వర్ణాశ్రమాభాసములు

27. కాన ద్వాపరాంతమునుండి వర్ణాశ్రమ ధర్మములలోఁ గొన్ని మన్వాది శాస్త్రానుగుణముగ నున్నట్టు లగపడవు. పిదప రాను రాను క్షత్త్రియపరిపాలనలు క్షీణించుటచేతను, బ్రాహ్మణాదులార్యావర్తమునువదలి వింధ్యదక్షిణమున వ్యాపించుటచేతను, గురువులుగా నుండవలసిన బ్రాహ్మణులు, అర్థకామపరులై ధర్మమునంతగాఁ బాటింపకపోవుటచేతను, బౌద్ధయవన మ్లేచ్ఛపరిపాలనములు, బ్రాహ్మణ సాంగత్యములు, వృద్ధికాగను, బౌద్ధజైనమ్లేచ్ఛ సిక్కు క్రిస్తుమతాదుల వ్యాప్తివలనను, దేశికులగృహాచారములు క్రమముగా మారి పూర్వధర్మములలో వ్యత్యయము గలిగించెను. జనుల ధర్మములు దేశకాలనిమిత్తానుగుణమున తప్పక మారును. వానిమార్పు నీరుపల్లమును వెదకునట్లు స్వభావసిద్ధము. గుణకర్మములవలనఁ బుట్టిన వర్ణములకు రానురాను ధర్మచ్యుతి కలిగెను. దేశకాలనిమిత్తములచే స్మృతిసూత్రకారులు ధర్మవ్యవస్థ నప్పుడప్పుడు చేయుటకు వాని మారుదలయే కారణము. "ధర్మజ్ఞసమయః ప్రమాణం వేదాశ్చ" అని ధర్మముదెలిసి వారి కట్టుబాటు వేదమువలె ప్రమాణమని సూత్రకారులు సెలవిచ్చిరి. కాననే ప్రబలవ్యాప్తిగల యాచా

రములను శిష్టులంగీకరించుటచే నవి శాస్త్రవిరుద్ధములైననూ
వానిని ధర్మములుగా స్వీకరింపవలయునని బోధాయనమహ
ర్షులు 2500 ఏండ్లక్రిందట నుడివెను. అట్లే గౌతమాపస్తం
బాశ్వలాయనకాత్యాయనాదిఋషులితరాచారములనుగూడ
మన్నించిరి. తర్వాతఁగూడ 24 గురు ధర్మశాస్త్రజ్ఞులు
తైత్తిరీయ శిక్షావల్ల్యుపాంత్యానువాకాదుల ననుసరించి
ధర్మసంగ్రహామునుజేసిరి. పిదప బంగాళాంధ్రదేశములకు జగ
న్నాథాదులును, గుజరాతీ మహారాష్ట్రములకు మయూఖా
కారాదులును, నితరహిందూస్థానమునకు విజ్ఞానేశ్వర మాధ
వాచార్యులును, స్మృతులలోని యాచారవ్యవహార ప్రాయ
శ్చిత్తకాండములన్నింటికిఁ గాని లేక కొన్నింటికిఁగాని వ్యా
ఖ్యలనుజేసి వానిలో నప్పటి శిష్టాచారములను గలిపిరి. అం
తకుముందే బహ్వాచార భేదములచే బ్రాహ్మణాదులు గౌడు
లనియు ద్రావిడులనియు విభక్తులైరి. ఆయుభయ దేశము
లమధ్యను వింధ్యపర్వతముగలదు. దానికి నుత్తరమున
నున్నవారి నౌత్తరీయులనియు, దక్షిణముననున్నవారిని దాక్షి
ణాత్యులనియు, ననియెదరు. ఈయాచారములలోఁ బ్రాచీ
నములగు కొన్నింటిని ఆర్యదేశాచారములను శీర్షికక్రింద నీ
వ్యాసారంభమున సంగ్రహించి నాఁడను. వానిప్రచారము
బోధాయన కాలమునకుఁబూర్వమునుండి నేటివఱకుఁగలదు.
వానిని మాధవాచార్యులు 600 యేండ్లక్రిందననువదించి
యంగీకరించిరి. అట్లే కర్ణాటక మహారాష్ట్రాంధ్రద్రవిడశిష్టు
లంగీకరించిన మేనఱికము లోనగు వివాహాచారములు, ఋ

గ్వేదగతసర్వసూక్తము ననుసరించి స్మృతులకు వ్యతిరేకములైనను, మాధవాచార్యులు వానిని సమర్థించిరి. కానియాయుర్వేదజ్ఞులును, దేశస్థులలో దేహపాటవముండుట యావశ్యకమనువారును, సోత్తరీయులును, వానినొప్పరు. అరవద్రావిడులలోఁగూడ నీయాచారము ద్రవ్యాశాదులచేఁ బ్రవేశించినదని వగచుచున్నాఁడను. కనుకనే ప్రాయికముగ పంచద్రావిడుల కంటె గౌడులలో కాయపుష్టిగలవారు మెండు. మఱియు నేపాళములో మహిషమాంసమును బ్రాహ్మణులు భక్షింతురఁట. కాశ్మీర దేశములో మహమ్మదీయులు హిందువుల సేవకులు. వారు వంటఁజేసినచో బ్రాహ్మణులు వైశ్యదేశమునుజేసి భుజించెదరఁట. పూర్వము శూద్రులు వండినచో విప్రులు వైశ్యదేవమును జేయునగునను నాపస్తంబవాక్యమువలె నీయాచార మిప్పుడున్నది. ఓఢ్రబంగాళమైథిలీబ్రాహ్మణులు మత్స్యాదులను, బంగాళములో శక్తిపూజను జేయు విప్రులు మేకమాంసమును, దినియెదరు. సింధుదేశములో వైశ్యులు బ్రాహ్మణక్షత్రియులకు వంటఁ జేయుదురు. ఓఢ్రదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు బ్రాహ్మణేతరులకు వంటఁ జేయుదురు. ఉత్తరపశ్చిమదేశములలో భోజనకాలమందు విప్రులకు దృష్టిదోషము లేదు. పూటకూళ్లలో దక్షిణహిందూ దేశములోఁగూడ దృష్టిదోషములేదు. ఇప్పుడు లౌకికవ్యవహారాది నిమిత్తము ప్రయాణవ్యాపకము సీమయాత్రలు, 'టీపార్టీలు,' 'అట్హోములు,' లౌకికవిందులు, Cosmopolitan విందులు

ఎక్కువకాఁగాను, రైళ్ళవగయిరాలలోను కాంగ్రెస్సు
వగయిరా మనదేశ సమావేశములలోను, గాంధీమహా
త్మాదుల బోధాచరణాదుల వలనను, దృష్టి దోషము
లేనేలేదు. శ్రీజగన్నాథములో వర్ణవిచక్షణలేకయు, నెం
గిలిలేకయు, స్వామిప్రసాదమును నాలుగు వర్ణములవారు
స్వీకరింతురు. మాళ్వాలోనగు ప్రదేశములలో, తోళ్ళ
తిత్తులలోని నీఁటిని బ్రాహ్మణాదులు, ప్రకృతవు కొళాయి
నీరువలె, గ్రహింతురు. ఉత్తర దేశములో బ్రాహ్మణేతరులు
తెచ్చిననీఁటిని విప్రులువాడుదురు. ముట్టయినస్త్రీని మహా
రాష్ట్ర దేశములో దూరముగనుంచరు. మడిబట్టఁ గట్టుట
దేహశౌచము నిమిత్తమేర్పడినను దాని విషయములో ఆంధ్ర
ద్రవిడ గౌడాదులలో భిన్నాచారములు గలవు. విచారిం
చినచో నన్నింటిలోను లోపములు గననగు. దక్షిణవైష్ణ
వాద్యాలయములలో నున్న అన్నవినియోగము, అన్నవిక్ర
యము, నెంతటి యనాచారమునకును, దుర్వృత్తమునకును,
దావిచ్చుచున్నదో వివేకులరయనగు. ఉత్తరదేవాలయము
లలో నున్న సత్త్వభక్తివిరక్తి హేతువులు, దక్షిణదేవతా
గృహములందుఁ గానరావు. రాజసతామసవికారములు మెండు
గఁబొడకట్టును, కాన శోచనీయము. ప్రపత్తియని సాకుబెట్టి
కొని శ్రౌతస్మార్తాది కర్మలకుఁ బ్రయోజనము లేదని వానికి
సున్నఁజుట్టి సర్వఫలములు దేవాలయములోని యర్చావిగ్ర
హపూజవలననే లభ్యములని, ద్రవిడప్రబంధ రహస్యార్థము
నెఱుగక ప్రవర్తించువారి మోహమేమని చెప్పవచ్చును?

మఱియుఁ బరమతస్థులగు రాజులు మన రాజ్యపాలనముఁ జేయుటచేతను, శైవశాక్తవైష్ణవాద్యాగమ ప్రాబల్యము చేతను, బ్రాహ్మణాదులు సద్వృష్టమగు పరలోక ఫలముకంటె దృష్టమగు నీలోకఫలమునే యెక్కువగఁ గోరుటచేతను, విప్రులకు దవ్యఖ్యాతి పూజాధికారములం దాసక్తి హెచ్చగుట చేతను, వేదశాస్త్రాది విద్యలను న్యాయాచారములను వదలి క్రొత్తత్రోవలం దొక్కిరి. కావననే 'నందాంతం క్షత్రియ కులం' అని పురాణములలో నుండుటను బట్టియు, పూర్వ క్షత్రియు లిప్పటికి షుమారు 2300 ఏండ్లక్రిందట నంత రించినట్లగపడును. 600 ఏండ్లక్రింద మాధవాచార్యులు, శ్రుతిస్మృతి సూత్రాదులలోఁ జెప్పిన ముఖ్యబ్రాహ్మణులు, ముఖ్యశూద్రులు, లేరనియు, క్షత్రియవైశ్యుల స్వరూపమే లేదనియు, పరాశరస్మృతి వ్యాఖ్యలో స్పష్టముగా వ్రాసిరి. ఇప్పటికి షుమారు 200 ఏండ్లక్రింద వేంకటాధ్వరులు విశ్వ గుణాదర్శములోని భారతదేశముల వివిధాచారముల వర్ణ నముఁజూడనింక పెక్కు వ్యత్యయములగపడు. అప్పుడు 'ఉర్దూ' భాషకును, ఇప్పుడు 'ఇంగ్లీషు' భాషకును వ్యాప్తి. అప్పుడు తురకలు, ఇప్పుడింగ్లీషువారు, ప్రభువులు. మఱియు రాజరాజనరేంద్రుని కాలమునుండి ఆంధ్రదేశములో సం స్కృతముకంటె తెలుగుచదువునకు వ్యాప్తి మెండుగ నుండెను. ప్రాచీన విద్యాచారములు హిందూదేశమందంతటను మా రుటకు నింకనొక ప్రబలకారణము గలదు. బౌద్ధమతస్థు లను మనదేశములోనుండి తరిమినప్పటినుండి పురాణాగ

మాదుల వ్యాప్తి యిప్పటికి 2000 ఏండ్లనుండి హెచ్చి వివిధాచారములు ప్రబలి పూర్వాచారములలోఁ గొన్నిటిని గప్పి గొన్నింటిని మార్చినవి. బౌద్ధకాలము (బి. సి. 500 ఏండ్లనుండి ఏ. డి. 200) వరకు దేశభాషల ప్రాబల్యము, శూద్రప్రాయులగు క్షత్రియేతరుల రాజ్యపాలనము, హెచ్చెను. 1500 ఏండ్లనుండి వైదికులగు ద్రవిడ, టంక, భర్తృప్రపంచ, కుమారిల, శంకర, రామానుజ, మధ్వ, వల్లభ, నింబార్క ,విజ్ఞానభిక్షు లోనగు మతాచార్యులును వారి శిష్యప్రశిష్యులును వేదవేదాంతములకు భిన్నభిన్నార్థములను వ్రాసి వానిని వ్యాపింపఁజేయుటచేఁ గర్మవిషయములోఁగూడ వారి యనుయాయులు భిన్నమార్గస్థులైరి. దానిచే వర్ణాశ్రమధర్మములు మారినవి. 1000 ఏండ్లనుండి మనదేశమున భక్తులను దాసకూటము బయలు వెడలి, భక్తి జ్ఞాన వైరాగ్య లోకోపకారములను పట్టింపని కేవల శ్రౌత స్మార్తాదికర్మములనునిరసించి,దైవభక్తినిలోకసేవను,వృద్ధిపఱచిరి. ఉత్తరహిందూస్థానమున గురునానక్, తులసీదాసు, కమాల్ దాసు, శ్రీకృష్ణచైతన్యులు, లోనగువా రుదయించి, కొందఱు వేదభిన్నధర్మములను, గొందఱేక వర్ణమునుజెప్పి, కర్మముకంటె భక్తిజ్ఞానవైరాగ్యములే మోక్షదాయకములనియు, వర్ణవిభాగమంతగ గమనింపఁగూడదనియు, బోధించిరి. అట్లే మహారాష్ట్రములోనివృత్తి, సోపానుఁడు, ముక్తాబాయి, జాని, అక్కాబాయి, వేణుబాయి, నామదేవుఁడు, ఏకనాథుఁడు, రామదాసస్వామి, తుకారాం,

షేకుమహామ్మదు, దామాజి, చొక్కమేళ, నరహరి, సోమనాధుడు, మున్నగువారు బోధించిరి. ఆంధ్రదేశములో వేమన, రామదాసు, నృసింహదాసు, నిట్టలప్రకాశదాసు, రంగదాసు, లోనగు వారి చర్యలు గూడ సఫలీ పరిణమించినవి. ద్రవిడదేశములో నమ్మాళ్వారు, పెరియాళ్వారు, తొండరప్పొడియాళ్వారు, తిరుమంగయాళ్వారు, లోనగు వైష్ణవాగ్రేసరులు, అప్పరు, అవ్వార్, మాణిక్యవాచకర్, సుందరర్, తాయుమానవర్, లోనగు శైవభక్తులు, కన్నడదేశములోని పురందరదాసు, జగన్నాథదాసు, కనకదాసు, బసవేశ్వరుడు లోనగు విష్ణుశివభక్తులు, దేశభాషలలో గద్యపద్య యక్షగానములలో బోధించిరి. ఇట్లే ద్వైతాద్వైతవిశిష్టాద్వైతశైవాదిమతములనువ్యాపింపజేయు బ్రహ్మక్షత్రియాది పీఠస్థులుగూడ పూర్వకర్మములను వారి మతాచారముల కనుకూలముగ మార్చిరి. ద్రావిడ దేశములో శూద్రులగు పండారపీఠస్థులు శైవాగమములను, కన్నడ తెలుగు దేశములలోనున్న శూద్రులగు వీరశైవపీఠస్థులు శైవదీక్షలను, వ్యాపింపజేసి, శ్రౌతస్మార్తాది కర్మములను మార్చిరి. భక్తిప్రపత్తిమార్గములకు వ్యాప్తి యిన్ని కారణములచే నెక్కువయయ్యెను. ఈభక్తుల మతవ్యాప్తియు, దీనికిముందున్న బౌద్ధజైనాది మతవ్యాప్తియు, దానికి ముందున్న భారత భాగవతాదుల వ్యాప్తియు, హింసాపూర్వకములగు శ్రౌత కర్మములకంటె నహింసారూపకములగు శ్రవణకీర్తనజపస్మరణాదులు, హరిహరాదిభక్తిబోధకములయందు నమ్మక

మును గలిగించెను. కానినే శంకరరామానుజమధ్వాచా
ర్యులు బ్రహ్మసూత్రభాష్యములలోని 'అశుద్ధమితిచేన్న శబ్దాత్'
అనుసూత్రమునకు వ్యాఖ్యానము హింసాపూర్వకమగు శ్రౌతకర్మము,
వేదప్రమాణము గలదిగానం జేయనగునని వ్రాసినను, మా
ధ్వులు పిష్టపశువులతో యజ్ఞములను జేయుచున్నారు. తెం
గలి వైష్ణవవల్లభీయులు వానిని చేయుటలేదు. ద్వైతా
ద్వైత విశిష్టాద్వైతమతవ్యాప్తి ప్రబలముగాంగ నామతస్థు
లలో దేశాదినిమిత్తములచే భిన్నాచారము లెక్కువయి,
పెక్కు నిబంధనగ్రంథములు ప్రబలినవి. నిర్ణయసింధువు,
ధర్మసింధువు, హేమాద్రి కమలాకరము, వైద్యనాథదీక్షి
తీయము, ఆనందాశ్రమపత్రిక, లోకప్రకాశస్మృతి లోనగునవి
దృష్టాంతములు. ఇవి బయలువెడలంగ ఆంధ్రమహారాష్ట్ర
కర్ణాట ద్రవిడదేశములలోని శిష్టులు వీనినంగీకరించుటచే
నూతనాచారములు ధర్మములుగ నెన్నంబడినటులు ప్రకట
నము చేయంబడెను. తర్వాత రానురాను ప్రాచీనాచారములు
మారినవి. చాళుక్యతురుష్క ప్రభుత్వకాలమునుండి వారి
వ్యవహారము ఆంధ్రదేశములో బ్రాహ్మణాదులు సాగించు
టచే లౌకికవృత్తిలోం బ్రవేశించిన కొందఱు బ్రాహ్మణుల
ధ్యాపనయాజన ప్రతిగ్రహములగు మూండు జీవికలనువద
లిరి. వారి జీవనము దేశప్రభుల సేవవలన జరుగుచుండు
టచే నాకర్మలను వీడిరి. వారును వారిసంతతివారును వారి
యనుయాయులును రెడ్లక్రిందను, ఇతరమ్లేచ్ఛరాజులక్రిందను
రాజ్యతంత్రములలోను, సేనాధిపత్యములలోను, దేశపాండ్యా

మొదలు గ్రామకరణీకమువఱకు నుండు నుద్యోగములలోఁ బ్రవేశించి మనదేశమున కభివృద్ధిని జేసిరి. వారినే నియోగి బ్రాహ్మణులందురు. ఇంగ్లీషు ప్రభుత్వము వచ్చినపిదప నితరబ్రాహ్మణులగు వైదికులుగూడ నింగ్లీషును జదివి లౌకికోద్యోగులలోను ప్లీడరు మొదలగు ప్రాడ్వివాకపదవు లలోనుకృషివర్తకవ్యాపారములలోనుఁ బ్రవేశించుటచేనిపుడు లౌకికకార్యములలో మెలఁగు బ్రాహ్మణులలో వైదికులు నియోగులనను భేదము నామమాత్రావశిష్టమైనది. వేద శాస్త్రసంపన్నులగు వైదికులపిల్లలింగ్లీషునభ్యసించి లౌకిక కార్యములుసేయుట ప్రతిదినము మనము చూచుచున్నా రముగదా! మఱియు బ్రాహ్మణులందఱు నొకవర్ణమువారై నను దేశభాషాచారములు భిన్నములగుటచేతను, నొక భాషను మాటాడువారిలోనే వివాహాది సంబంధమును భిన్న భిన్నముగఁ జేయుచువచ్చినారు. మఱియు నాంధ్రబ్రాహ్మ ణులలో నుండు నవాంతరదేశములను బురస్కరించుకొని వేఁగినాఁడు, వెలినాఁడు, తెలుఁగునాఁడు, ములికినాఁడు, కాస లనాఁడు లోనగు భేదములు స్వల్పాచారభేదములగుటచేఁ గలిగి వివాహాదిసంబంధముల నేనాఁడివారానాఁడియందే చేయు దురు. వానిలో నవాంతరభేదములుగలవు. వీరు నియోగి బ్రాహ్మణులతో సంబంధమునుజేయరు. నియోగులలో నారువేలవారు, పాకనాటివారు, అని రెండుతెగలవారు పర స్పరము సంబంధముఁ జేయలేదు. ఇప్పుడు విరళముగఁ జేయుచున్నారు. ఆరువేలవారియాఁడుపిల్లలను

గోలకొండ నవాబులగు తెలంగాణ్యానియోగులకును, శ్రీవైష్ణ
వులకును, మాధ్వులకును, నిత్తురు కాని కొన్ని యేండ్లనుండి
పలఘాటుపిల్లలను ఆంధ్ర వైదికబ్రాహ్మణులు కొని పెండ్లి
చేసికొనుచున్నారు. మఱియు నీవైదికుల పిల్లలను నియోగ్యా
గిబ్రాహ్మణులకియ్యరు. శ్రీవైష్ణవబ్రాహ్మణులు తెనుఁ
గేమాట్లాడినను ద్రావిడులు నాంధ్రులు నను రెండు తెగ
లుగానుందురు. వారిలో 'కుడి'సంఘము అను నవాంతర
భేదములనేకములుండుటచేఁబరస్పరము భోజనమును సంబంధ
మును జేయరు. మాధ్వులలో గృహస్థులు, ఆచార్యులు, అను
భేదమున్నను భోజనసంబంధములు గలుగును. 'సంగి సంగు'
లను వారుమాత్రము స్మార్తాదిగంధమంటరు. అష్టసంబి,
తంబళలలోను భేదములుగలవు. శూద్రులలో వెలమ,
కమ్మ, కాపు, తెలగ, బలిజ, సెట్టిబలిజ, లింగబలిజ, జం
గము, సాతాని, ముతరాసు, రెడ్డి, రెడ్డిక, కాళంగి, మేదర,
గొల్ల, గాజులు, గౌండ్ల, ఈడిగ, జాండ్ర, సాలి, పట్టుసాలి,
పల్లె, మరకాండ్రు, బోగము, జక్కుల, సాని, చాకలి, మంగలి,
బోయ, మేదర, యానాది, ఎఱుకల, మొదలగుపలుతెగలు, నాచార
ములును గలవు. కంసాలి, కంచర, వడ్రంగి, చిత్రకారులగు
ముచ్చెవారు, రంగిరీజు, మొదలగువారంతరవర్ణులు. వారంద
ఱిలోఁ బరస్పరము భోజనసంబంధములులేవు. వీరందఱు
పంచమవర్ణులగు మాలమాదిగలచే భూవ్యవసాయపుఁ బను
లను, పశుపాలనమును, జేయుచుందురు. కాని వారినిండ్ల
దగ్గఱఁగ కాపురమునుంచరు. వారినంటరు. వారిని వేఱుపాలె

ములలోఁ గాపు ముంచెదరు. ద్రావిడ కర్ణాటక మహా రాష్ట్ర ఘూర్జర గౌడాదులలోఁగూడ ననేక భిన్నములగు తెగలవారుగలరు. ఆంధ్ర క్షత్రియులలోఁ జాలమంది శూద్రాచారము నవలంబించిరి. వారి స్త్రీలలో ఘోషా యుండుటచే శూద్రులసేవ వారికావశ్యకము. ఆయుభయు లకు వ్యవసాయము సమానధర్మము. కన్యకాపరమేశ్వరిని కులదేవతగస్వీకరించి శ్రౌతస్మార్తకర్మములనువదలి యాంధ్ర వైశ్యులు పురాణాచారము లనవలంబించిరి. కాని కొందఱు మాత్రము పూర్వాచారము నవలంబించుచున్నారు. వారిని 'గౌరకోమటు' లందురు. కళింగకోమటులు నూతనులు. వారు గంజాంజిల్లాలోని యుత్తరభాగమున నున్నారు. కాని వారికి శ్రౌతస్మార్త కర్మములనుగూర్చిన జ్ఞానము శ్రద్ధయు లేదు. కావునదానివ్యాప్తిక్షీణించుచున్నది. పరిశుద్ధ బ్రాహ్మ ణులకే యాకర్మములందు శ్రద్ధనశించుచున్నందున నితరవర్ణ ములకుఁ జెప్పవలయునా? ఇప్పటి బ్రాహ్మణాది సర్వవర్ణము లలో వారి స్వధర్మములను వదలి ధాన్యసువాది క్రయవిక్ర యములు, సభలలో తప్పుడుసాక్ష్యమిచ్చువారు, అగ్రహా రాదులుగలవారు, వడ్డీలోనగు వర్తకముఁజేయువారు, పరిచార కులు, భూమిని సాగుచేయువారు, ముష్టినెత్తుకొనువారు, చౌర్యాది దుర్వృత్తులుగలవారు, నున్నారు. మొత్తమున సర్వ వర్ణులలోఁ జాలమంది వాణిజ్యాదిరూపమగు వైశ్యధర్మమును ద్రవ్యసంగ్రహయత్నము నిప్పుడు విశేషముగఁ జేయుచు న్నారు. సర్వాశ్రమములు గృహస్థాశ్రమధర్మములను సామాన్య

ముగ నాచరించుచున్నారు. కృషి గోరక్షణము చేయుచుఁగ శూద్రులకున్నను బ్రాహ్మణ క్షత్రియులలోఁ జాలమంది, వైశ్యులలోఁ గొందఱుమాత్రమే, భూమిని సాగుఁజేయుచుఁ జేయించుచు దానివలననే జీవించుచున్నారు. కేవలమధ్యాపనయాజన ప్రతిగ్రహములవలన జీవించు బ్రాహ్మణులతి స్వల్పసంఖ్యాకులు. వేయిమందిలో నొకఁడైనను స్మార్త కర్మములగు వైశ్వదేవాదికములలోఁగొన్నిఁటినేనియు, జేయుటలేదు. పూర్వాచారపరాయణులగు బ్రాహ్మణాదులు పల్లెటూళ్ళలోను, బస్తీలలోను, పుణ్యతీర్థములలోను, క్షీణించుచున్నారు. సర్వులుసామాన్యముగ నర్థకామపరులై ప్రాచీన ధర్మవిముఖులగుచున్నారు. కాన మనదేశమున కనేక కాలారిష్టములు సంభవించినవి, ఇంకను రానున్నవి. మఱియును మన హిందూదేశములో బ్రాహ్మణాది సర్వవర్ణములలో నవాంతరవర్ణభేదములు 300 పైగానున్నవని జనాభాలెక్కవలనఁ దేలినవి. దేశభాషలు పెక్కులుగలవు. అందఱు నార్యమతావలంబులై శ్రుత్యాదులను బ్రమాణములే నొప్పినను ననేకవేలయేండ్లనుండి భిన్నాచార పిశాచగ్రస్తులైయున్నారు. పూర్వకాలములోనే నాలుగువర్ణములు వానిసంకరములగు నను లోమప్రతిలోమ జాతులనేకములునున్నట్లు మన్వాదిస్మృతితిహాస పురాణములు వివరించినవి. భారతయుద్ధకాలమున నుత్తరహిందూస్థానమున 156 తెగలవారును, దక్షిణమున 52 ను, ఉత్తరమునమండు నితరజాతీయులగు యవనాదులు 26 గురు నున్నట్లు భీష్మపర్వములో వర్ణింపఁబడియున్నది.

ఇప్పటికి వారునిక రెండింతలు గలరు. వీరిలోనుండు నార్యులు ప్రాచీనములగు నాలుగువర్ణములుగ మారినచో వారిలో నైకమత్యత హెచ్చి వారికిని, వారిసంతతివారికిని, వారి జన్మభూమియగు భారతమాతకును, సకలవిషయములలో శ్రేయోదాయకమగు. కాని యది గొంతెమ్మకోరికయా! ఎప్పుడైననుసాధ్యమా! అను సంశయముమాత్రము దోఁచుచున్నది. కాని పరరాజులు మనకేలికలగుటచేతను, కావలసిన సౌఖ్యములు లేకపోవుటచేతను, మనదేశపు ద్రవ్యాదులనేకములుగ వారి దేశమునకును, నితరదేశములకును బోవుటచేతను, శిల్పపారిశ్రామికపుఁబనులు మనదేశమంతటను వృద్ధిఁజేసినఁగాని, మనకర్థవృద్ధి కానేరదు. కనుకను దానియార్జననిమిత్త మితరదేశములకు నౌకావిమానముల మీఁద రాకపోకలగత్యము గానను, నిమ్నజాతులగు పంచమాదులయొక్కయు మన స్త్రీలయొక్కయు దురవస్థ మాన్పి వారిని బాగుచేయనిది మనకుఁ బురోభివృద్ధిగలుగదు గనుకను, దేశమందంతటను ప్రాథమిక విద్యావ్యాప్తియత్యంతావశ్యకము గనుకను, మనదేశములోనున్న యార్యులకును, నితరమతస్థులకును, నైకమత్య మత్యావసరముగనుకను, స్వరాజ్యపాలనమునకు సమైక్యమత్యావశ్యకముగనుకను, మన ప్రాచీనధర్మము లతిత్వరలో మారవలసినతరుణము వచ్చినదని తోచుచున్నది. ఇట్టి హేతుపుంజములచే వర్ణాశ్రమధర్మములు శ్రుతిస్మృత్యాదులలోఁ జెప్పఁబడినట్లిప్పుడాచరణములో లేక మారినవి. ఇంకను మారు

చున్నవి, మూలమునున్నవి. ఇప్పుడు సర్వవర్ణులు సామాన్యముగ నాచరించుఁ గర్మములలోను, నాచారములలోను, కొన్ని యధర్మములు కానవియు, ధర్మాభాసములవియు. స్పష్టముగ నరయనగు.

ఇతి శివం.

వావిలాల వేంకట శివావధాని.



శుద్ధపత్రిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	12	మోాషను	మోాక్షము
2	20	వాయుము	వాయు
3	3	జ్ఞానములను	జ్ఞానములను,
3	6	యూార్యావర్తన	యూార్యావర్త
6	11	(మను అ 2-16,-22)	(మను అ 2-16,22)
5	1	యూాం దేశములున్న	యూామన దేశమగు
5	4	5,6.	5,6
5	10	వింధ్య	వింధ్య
6	3	నాగరకత	నాగరికత
6	7	పైనిచెప్పిన	పైనచెప్పిన
6	9	గౌతముడు	గౌతములు
6	12	నేటికని	నేఁటికిని
7	4	తొాడలు	తొాడలు
7	7	దాత్పర్యము,	ఁదాత్పర్యము.
7	8	బురాణములలో	బురాణములలోఁ
7	15	ఛందోంథంతరగం	ఛందోరథంతరగం
7	18	సృజ్యతత్రిష్టు	సృజ్యతత్రిష్టు
8	16	పుట్టింపబడి	పుట్టింపఁబడి
9	1	స్తోమమును	స్తోమము
9	1	విశ్వదేవును	విశ్వేదేవులు
9	4	ఏలననఁగా	ఏలయనఁగా
9	6	ఏలనన	ఏలయన

9	15	వలయస	వలయన
9	15	వీని 16 పజ్క్తిలో-6	వీని
10	3	అంధకారావృతే	అంధకారావృతే
10	16	స్వయంవేత్	స్వయంభవేత్
10	20	వర్ణానువ్రతిలోమేజాతో	వర్ణానుప్రతిలోమేనజాతో
10	23	కీర్తితః	కీర్తితః
11	22	ప్రకీర్తితాః	ప్రకీర్తితః
12	2	వేదేహాఖ్య	వైదేహాఖ్య
12	3	వేల	బల
12	12	ప్రకీర్తితాః	ప్రకీర్తితః
12	21	రజకోజ్జేయః	రజకోజ్ఞేయః
13	15	జాతష్షష్ఠోష	జన్మతష్షష్ఠహాష్ఠా
14	4	కురుతే	కురుతే
14	18	ఛేద్	ఛేద్
15	8	క॥ అనికరుణ	క॥ ‘‘అనికరుణ
15	3	పారిం	పారం
15	8	క॥ అనికరుణ	క॥ ‘‘అనికరుణ
16	1	లంగనలతోడనియించి	లంగనలతోడజనియించి
16	4	వ్యత్యయముతిలో	వ్యత్యయముప్రతిలో
20	5	ముక్తిబడ	ముక్తింబడ
20	11	అగ్నిదేవత	(అగ్నిదేవత
21	2	సిత్వా”.॥.	సిత్వా.॥.
21	10	శూద్రః. 15.	శూద్రః”. 15.
22	2	(గీ 4 అ 1 శ్లో)	(గీ. 4 అ. 12 శ్లో)

2	8	వర్ణవిభాగముఁ	వర్ణవిభాగము
2	10	నుపచారకములుగ	నుపచారకములుగఁ
ʻ	14	ద్వీపములలోగూడ	ద్వీపములలోఁగూడ
4	20	ననువదించుటయేఁగాక	ననువదించుటయేగాక
6	12	ఒర్పు	ఓర్పు
6	20	జాతివావే	జాతివాగే
7	11	వాద	హ్వాద
8	22	పుట	పుటలు)”
9	3	అక్కడచాల	అక్కడఁజాల
9	10	(Taltecs)	(Toltecs)
9	11	వైశ్యులార్యతో	వైశ్యులార్యులతో
9	23	నార్యులే,.	నార్యులే.”
0	2	ధర్మములకు	ధర్మములకుఁ
0	16	కారణము,	కారణము.
1	20	Peligree	Pedigree
2	22	లయినారు. విశ్వా	లయినారు. కానివిశ్వా
3	1	వచ్చినది. కాని	వచ్చినదికాని
4	6	వానసికౌశిక।	వాఁనసికౌశిక।
4	18	బ్రిహ్మ	“బ్రిహ్మ
ʼ5	6	వరించుగాక,’	వరించుఁగాక
38	6	క్లేశములు,	క్లేశములు.
ʼ0	11	ఁదగదు.	ఁదగదు,
ʼ3	3	మును	ములను
43	3	నాఫలము	నాఫలముల

43	4	భక్తులకో జేసిన	భక్తులకో సమర్పణ జేసిన
45	20	గర్భాదానాది	గర్భాధానాది
46	7	బ్రిమ్ములు	జన్ములు
46	17	తపము	తపము,
48	22	సతీర్థ	సతీర్థ
49	8	శుసత్వము	శుద్ధసత్వము
51	3	ఆశమా	ఆశ్రమా
51	17	నైష్ఠికుడు	నైష్ఠికుండు,
52	7	ఁబుచ్చు	ఁబుచ్చి
54	11	వరా	వర్ణా
56	18	నాదేశస్థులు	నాదేశపురుషులు
58	3	వర్ణాశ్రమాభాసములు	వర్ణాశ్రమధర్మాభాసములు
58	20	దెలిసి	ఁదెలిసి
59	22	ష్ట్రాంద్రా	ష్ట్రాంధ్రా
60	13	మన్నది	మున్నదేము
63	21	లోని	లో, ని
64	2	లో	లో,
65	2	ర్య	ర్యాము
67	4	మ్యో	మో
67	17	నాచారు	భిన్నాచారు
69	2	దుర్లకున్న	ముర్లు
69	2	మంది	మందియు,